ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు




Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in సంపుటి : 01 సంచిక : 71 మంగళవారం 24 - 02 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-
Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in VOLUME : 01 Issue : 71 Tuesday 24 - 02 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## జూన్ 9 వరకు
# ఇళ్ల గణన!

- తెలంగాణలో మే 11 నుంచి జూన్ 9 వరకు ఇళ్ల గణన!
- కొనసాగుతున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- శాసనసభ బడ్జెట్ సమావేశాలపై మంత్రివర్గ భేటీలో చర్చ
- ధాన్యం సేకరణపైనా కేబినెట్‌లో చర్చ
- వేసవి కాలం మొదలైనందున వచ్చే 3 నెలలపాటు తాగునీటి సరఫరా ప్రణాళికతో పాటు, ఆరోగ్యం, విద్యకు సంబంధించిన అంశాలపై కేబినెట్‌లో చర్చ
- భూసేకరణ, భూముల కేటాయింపులు, ఉద్యోగాల భర్తీ, రైతు భరోసా నిధుల విడుదలపై కూడా కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశం



**వార్త సంధ్య, హైదరాబాద్, ఫిబ్రవరి 22 :** సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ కొనసాగుతోంది. మంత్రివర్గ సమావేశంలో పలు అంశాలపై చర్చిస్తున్నారు. ముఖ్యంగా శాసనసభ బడ్జెట్ సమావేశాలపై భేటీలో చర్చ జరుగుతోంది. వేసవి కాలం మొదలైనందున వచ్చే 3 నెలలపాటు తాగునీటి సరఫరా ప్రణాళికతో పాటు, ఆరోగ్యం, విద్యకు సంబంధించిన అంశాలపై కేబినెట్‌లో చర్చ. 2027లో జనగణన ప్రక్రియ : కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జనగణన 2027ను చేపట్టేందుకు రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గం చర్చించినట్లు సమాచారం. - మిగతా 2 లో

## డీజీపీ గారూ... అవి
# ఫేక్ న్యూస్ క్లిప్పింగ్స్




- బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు
- సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా ఫేక్ న్యూస్ క్లిప్పుల ప్రచారం
- ఇది పోలీసు వ్యవస్థ విశ్వసనీయతపై జరుగుతున్న దాడి అని హరీశ్ రావు ఆరోపణ
- ఫేక్ న్యూస్ వెనుక ఉన్నవారికి సీఎం అండదండలు ఉన్నాయా అని ప్రశ్న
- దుష్ప్రచారం చేస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్




## ఆ విషయంలో
# బీఆర్ఎస్ ఫెయిల్ అయింది

- జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
- జోగులాంబ గద్వాల జిల్లాలో రైతు సంఘర్షణ సభలో పాల్గొన్న కవిత
- భవిష్యత్తులో జోగులాంబ జిల్లా నుంచే కార్యక్రమాలు చేపడతామని హామీ
- నడిగడ్డను బీఆర్ఎస్ మోసం చేసిందన్న కవిత

## తమిళనాడులో 74 లక్షల
# ఓట్లు తొలగింపు




- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు మోగనున్న ఎన్నికల నగారా
- ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం తుది ఓటర్ల జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం
- పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికం
- తాజా జాబితా ప్రకారం రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 5.67 కోట్లుగా నమోదు
- వేసవిలో జరగబోయే ఎన్నికల కోసం ఈ జాబితానే కీలకం కానుంది

## బంగాల్‌ను
# 'సోనార్ బంగ్లా'గా మారుస్తాం

- బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలి
- ఆ రాష్ట్ర ప్రజలకు మోదీ లేఖ
- త్వరలో బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు
- ఈ నేపథ్యంలో బంగాల్ ప్రజలకు ప్రధాని మోదీ లేఖ
- బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని పిలుపు
- బంగాల్‌ను 'సోనార్ బంగ్లా'గా మారుస్తానని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు
- బంగాల్‌ను వికసిత్ (అభివృద్ధి చెందిన), సంపన్నమైన రాష్ట్రంగా మార్చాలనేది నా సంకల్పం" అని మోదీ లేఖలో పేర్కొన్నారు



**వార్త సంధ్య, ఢిల్లీ, ఫిబ్రవరి 22 :** మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని (ప్రభుత్వాన్ని మార్చాలని) ప్రజలను కోరారు. బంగాల్‌ను 'సోనార్ బంగ్లా'గా మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంగాల్ ప్రజలకు నరేంద్ర మోదీ లేఖ రాశారు. ఈ లెటర్లను బీజేపీ కార్యకర్తలు రాష్ట్ర ప్రజలకు అందించనున్నారు. "మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తాయి. రానున్న తరం భవిష్యత్తు మీరు బాగా ఆలోచించి తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. నేడు 'సోనార్ బంగ్లా' గురించి కలలు కనే ప్రతి యువకుడు, వృద్ధుడు, మహిళలు చాలా బాధలో ఉన్నారు. వారి బాధ నా హృదయాన్ని తాకింది. అందువల్ల నేను నా గుండె లోతుల్లో నుంచి ఒక తీర్మానం చేస్తున్నాను. బంగాల్‌ను వికసిత్ (అభివృద్ధి చెందిన), సంపన్నమైన రాష్ట్రంగా మార్చాలనేది నా సంకల్పం అని మోదీ లేఖలో పేర్కొన్నారు. - మిగతా 2 లో




## కరెంట్ కష్టాలకు
# వాట్సాప్‌లో చెక్

- టీజీఎస్పీడీసీఎల్ కొత్త సేవలు
- టీజీఎస్పీడీసీఎల్ వాట్సాప్ చాట్‌బాట్ సేవలు ప్రారంభం
- 87124 41912 నంబర్‌కు 'హాయ్' పంపి సేవలు పొందే సౌకర్యం
- బిల్లింగ్ వివరాలు, ఫిర్యాదుల నమోదు, సరఫరా స్థితిని తెలుసుకునే వీలు



## ప్రభుత్వ వైఫల్యమే
# కారణం

- కల్తీ పాల ఘటనపై జగన్ ఫైర్
- రాజమండ్రిలో కల్తీ పాలతో నలుగురి మృతి!
- ఈ ఘటనపై మాజీ సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి
- ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ
- ఒకే పాల వ్యాపారి నుంచి పాలు కొన్న బాధితులు
- పలువురి పరిస్థితి విషమం.. ఆసుపత్రిలో చికిత్స

**వార్త సంధ్య, అమరావతి, ఫిబ్రవరి 22 :** రాజమండ్రిలో కల్తీ పాలు సేవించి నలుగురు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సంఘటనపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి - మిగతా 2 లో

## ఆ మ్యాచ్ కూడా
# స్టేడియంకు వెళ్లి చూస్తా

- జగన్‌కు నారా లోకేశ్ కౌంటర్
- భారత్ టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు వెళితే ఆ మ్యాచ్ తప్పక చూస్తానన్న లోకేశ్
- అవసరమైతే జగన్‌కు కూడా టికెట్ కొనిస్తానని సెటైర్
- హెరిటేజ్‌కు ప్రభుత్వ లబ్ధి చేకూరలేదని స్పష్టీకరణ
- బడ్జెట్‌పై చర్చ కోరేవాళ్లు సభను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్న



**వార్త సంధ్య, అమరావతి, ఫిబ్రవరి 22 :** టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు ఫైనల్‌కు చేరితే, ఆ మ్యాచ్ చూసేందుకు తాను తప్పనిసరిగా వెళ్తానని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అవసరమైతే పులివెందుల ఎమ్మెల్యే (జగన్)కి కూడా తన డబ్బులతో టికెట్ కొనిస్తానని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. గతంలో తాను శ్రీలంకలో క్రికెట్ మ్యాచ్ వీక్షించడంపై జగన్ చేసిన విమర్శలకు లోకేశ్ తనదైన శైలిలో గట్టి కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ లాబీల్లో సోమవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "క్రికెట్ మ్యాచ్ చూడటానికి స్టేడియంకు వెళ్లాలా అని జగన్ - మిగతా 2 లో

## ఎక్కువ మంది పిల్లలున్నా
# పోటీకి అవకాశం

- సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్న వారు కూడా పోటీ చేసే అవకాశం
- మారిన పరిస్థితుల్లో జనాభా నిర్వహణకు ప్రాధాన్యం పెరిగిందని మంత్రి తెలిపారు
- అసెంబ్లీలో చట్ట సవరణ బిల్లు
- ఎనిమిదో రోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా పలు బిల్లులు ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం
- రైతుల నీటిపారుదల వ్యవస్థ యాజమాన్య సవరణ బిల్లు పెట్టిన మంత్రి నిమ్మల
- శాఖల వారీగా బిల్లులపై చర్చించి ఆమోదం తెలపనున్నారు
- అనంతరం ఆ 7 బిల్లులను ప్రభుత్వం శాసనమండలిలో ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం
- మహిళా ఖైదీల పిల్లల కోసం జైలులో ప్రత్యేకంగా అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు



**వార్త సంధ్య, అమరావతి, ఫిబ్రవరి 22 :** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో 8వ రోజులో భాగంగా నేడు ప్రభుత్వం బిల్లులు ప్రవేశపెట్టనుంది. శాఖల వారీగా బిల్లులపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. అసెంబ్లీ ఆమోదించిన అనంతరం ఆ 7 బిల్లులను ప్రభుత్వం శాసనమండలిలో ప్రవేశపెట్టనుంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ మేనేజ్‌మెంట్ ఆఫ్ ఇరిగేషన్ సిస్టమ్స్ సవరణ బిల్లు 2026ను మంత్రి నిమ్మల రామానాయుడు శాసనసభలో ప్రవేశపెట్టారు. 1997 ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య చట్టం ప్రకారం ఇద్దరు పిల్లలు కంటే ఎక్కువమంది కలిగి ఉన్నవారిని ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికకు అనర్హులుగా ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్ర సంతాన ఉత్పత్తి రేటును దృష్టిలో ఉంచుకుని 1997 చట్టానికి సవరణలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. చట్టంలోని 14వ సెక్షన్, సబ్ సెక్షన్(5)ను - మిగతా 2 లో

# సంపాదకీయం

## శుభ సంకేతాలు



బంగ్లాదేశ్ ఎన్నికల్లో తమ ఘోరపరాజయానికి మాజీ ప్రధాని షేక్‌హసీనా, భారతదేశం, ఇప్పుడు ఘనవిజయం సాధించిన తారీఖ్ రహ్మాన్ ఉమ్మడి కుట్ర కారణమని నేషనల్ సిటిజన్ పార్టీ (ఎన్సీపీ) నాయకుడు నహీద్ ఇస్లామ్ గురువారం చేసిన ఆరోపణలో ఏ మాత్రం నిజం ఉన్నా సంతోషించాల్సిందే. ఆయన చెప్పినట్టుగా బంగ్లాదేశ్ నేషనలిస్ట్‌పార్టీ ఘనవిజయంలో భారతదేశం కీలకహస్తం ఉన్నపక్షంలో తారీఖ్ రహ్మాన్ కొత్తప్రభుత్వంతో దౌత్యసంబంధాలకు ఇక తిరుగే ఉండదని అర్థం. హసీనాకు వ్యతిరేకంగా విద్యార్థి ఉద్యమాన్ని నడిపి, ఆమెను దేశంనుంచి వెళ్ళగొట్టిన ఈ నాయకుడు తమ కష్టమంతా సీట్లుగా మారనందుకు నిరాశలో ఏదో మాట్లాడుతున్నాడు. జమాత్ ఏ ఇస్లామీ కూటమి అద్భుతవిజయాలు సాధించి అధికారంలోకి రావాల్సివుండగా, ఈ కుట్రవల్లనే అది దూరంగా ఉండిపోవాల్సివచ్చిందని నహీద్ అంటున్నారు. ఎన్నికల్లో బీఎన్పీ ఘనవిజయం సాధించగానే దేశంలో చాలాచోట్ల స్థానిక అవామీలీగ్ నాయకులు తమ పార్టీ కార్యాలయాలు తెరిచారని, తామే ఎన్నికల్లో గెలిచినంత సంబరంగా నినాదాలు చేశారని, ఉమ్మడికుట్రకు ఇది బలమైన నిదర్శనమని ఈ యువనేత అంటున్నాడు. హసీనాను దేశంనుంచి తరిమివేసిన తరువాత ఆమె పార్టీ నాయకులమీదా, హిందువులతో సహా ఆమె మద్దతుదారులమీదా జమాతే దాడులు చేసిన సంగతి తెలిసిందే. నోబెల్ పురస్కార గ్రహీత మహ్మద్ యూనిస్ అండదండలతో బంగ్లాదేశ్‌లో జమాతే శక్తులు వరుస హత్యలకు తెగబడ్డాయి. హసీనా పేరెత్తడానికే వొణికిపోయే వాతావరణాన్ని తాము సృష్టిస్తే, ఇప్పుడు బీఎన్పీ రాగానే పరిస్థితులు మళ్ళీ మొదటికొచ్చాయని ఇతగాడి బాధ కాబోలు. అధ్యక్షుడి అధికారిక నివాసం బంగభవన్‌లో కాక, పార్లమెంట్ భవనంలో పదవీ ప్రమాణం చేయడం ద్వారా తారీఖ్ రహ్మాన్ చక్కని సందేశం ఇచ్చారు. ఏడాదిన్నరపాటు అల్లకల్లోలంగా ఉన్న దేశం తిరిగి గాడినపడిన ధైర్యం బంగ్లాదేశీయులకు కచ్చితంగా కలిగివుంటుంది. ఇద్దరు బేగమ్‌ల మధ్య దశాబ్దాలపాటు సాగిన యుద్ధంలో బంగ్లాదేశ్ నలిగిపోయింది. సమస్త వ్యవస్థలూ ఆ గట్టూ ఈ గట్టూ లెక్కనే పనిచేశాయి. ఇప్పుడు ఖలీదా ఈ లోకంలో లేరు, హసీనా దేశంలోనే లేరు కనుక ఒక కొత్తశకం ఆరంభమైందని బంగ్లామేధావులు నమ్ముతున్నారు. తారీఖ్ రహ్మాన్ తన తీరులో, మాటలో ఇప్పటికైతే ప్రజాస్వామికంగానే కనిపిస్తున్నారు. బంగ్లాప్రజలకు అసలైన ప్రజాస్వామ్యాన్నీ, హక్కులనూ హామీ ఇస్తున్నారు. మత, జెండర్ వివక్షలు లేని సమాజం గురించి మాట్లాడుతున్నారు. ఒక రాజకీయ కుటుంబం వారసుడుగా కాక, దేశాన్ని ఉద్ధరించి, ఉచ్ఛస్థితిలో నిలపెట్టబోయే మహానాయకుడుగా జనానికి కనిపించే ప్రయత్నం చేస్తున్నారు. దేశం మొత్తాన్ని ఒక్కటిగా ఉద్దేశించి మాట్లాడుతున్నారు. సంప్రదాయ బీఎన్పీ ఓటర్లతోపాటు అవామీలీగ్ ఓటర్లు, ముఖ్యంగా తమ రక్షణ గురించి తీవ్రంగా భయపడుతున్న హిందూ ఓటర్లతో సహా మైనారిటీలంతా ఆయనకే ఓటుచేశారు. యూనిస్ ఏలుబడిలో తమకు జరిగిన అన్యాయం ఇక పునరావృతం కాబోదని వారు ఆశపడుతున్నారు. తాలిబాన్ ఏలుబడిలో అఫ్ఘానిస్థాన్ మాదిరిగా తమ దేశం తయారు కాకూడదని కోరుకున్నవారంతా జమాతేను తారీఖ్ అదుపుచేయగలరని నమ్ముతున్నారు. తన రాజకీయమనుగడకోసం తారీఖ్ తీరు మార్చుకోరని అనుకుంటున్నారు. ఖలేదాజియా అనారోగ్యంతో ఉన్నప్పుడూ, అనంతరకాలంలోనూ భారతదేశంనుచి తారీఖ్‌కు సానుకూల, సయోధ్య సందేశాలు అనేకం అందాయి. ఆయన కూడా చక్కగానే ప్రతిస్పంది ంచాడు. అయితే, షేక్ హసీనా అప్పగింత వ్యవహారం ఉభయదేశాల మధ్యా ఒక కీలకమైన, వివాదాస్పద అంశంగా కొనసాగుతుం దనడంలో సందేహం లేదు. కానీ, ఆ విషయంలో ఒత్తిడి కొనసాగిస్తున్నప్పటికీ, ఇతరత్రా అంశాల్లో సత్సంబంధాలతో దానిని ముడిపెట్టే ఆలోచన తమకు లేదని తారీఖ్ రహ్మాన్ పార్టీ తన ఘనవిజయం అనంతరం విస్పష్టంగా ప్రకటించడం పెద్ద ఊరట. హసీనాకాలం నాటి సాన్నిహిత్యం సాధ్యపడకపోయినా, యూనిస్ ఏలుబడిలో మాదిరిగా ఉభయదేశాల సంబంధాలు దిగజారవని అనుకోవచ్చు. అయితే, 208 స్థానాల్లో 68 గెలుచుకొని రెండవ అతిపెద్దపార్టీగా అవతరించిన జమాతే ఇస్లామీ, వాటిలో 58 స్థానాలు భారత్ సరిహద్దుల్లోనే సాధించిన విషయం గుర్తుపెట్టుకోవాలి. ప్రధానంగా పశ్చిమబెంగాల్, అసోం రాష్ట్రాలకు అటువైపున ఈ సంస్థ బలంగా ఉన్నందున, భారత్ అప్రమత్తంగా ఉండటంతో పాటు, మన నాయకుల మాటలూ చేష్టలూ అదుపులో ఉండటం కూడా అవసరం.

## ఆ మ్యాచ్ కూడా స్టేడియంకు వెళ్లి చూస్తా

**మొదటిపేజీ తరువాయి** – అంటున్నారు. టీమిండియా ఫైనల్‌కు వెళితే కచ్చితంగా వెళ్తాను. ఆయనకూ (జగన్‌కు) ఓ టికెట్ తీసుకుంటా" అని లోకేశ్ అన్నారు. తాను గతంలో సొంత డబ్బులతోనే మ్యాచ్ చూశానని మరోసారి స్పష్టం చేశారు. ఇదే సమయంలో వైసీపీ ప్రభుత్వంపై, జగన్‌పై లోకేశ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్‌కు చెందిన సాక్షి మీడియా, భారతి సిమెంట్స్ సంస్థలకు రూ. 1000 కోట్ల మేర అడ్డగోలుగా లబ్ధి చేకూర్చారని లోకేశ్ ఆరోపించారు. అయితే, తమ కుటుంబ సంస్థ అయిన హెరిటేజ్‌కు ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా ప్రయోజనం కలగలేదని తేల్చిచెప్పారు. హెరిటేజ్ నెయ్యిపై వస్తున్న విమర్శలను తిప్పికొడుతూ.. కిలో నెయ్యి మార్కెట్‌లో రూ. 1,000కి పైగా ఉంటే, రూ. 360కి ఎక్కడైనా దొరికితే అది కల్తీదేనని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే హెరిటేజ్‌పై సెబీకి ఫిర్యాదు చేశారని మండిపడ్డారు. బడ్జెట్‌పై చర్చ జరగాలని వైసీపీ సభ్యులు డిమాండ్ చేయడం హాస్యాస్పదంగా ఉందని లోకేశ్ విమర్శించారు. నిజంగా చర్చపై చిత్తశుద్ధి ఉంటే, నాలుగు రోజుల పాటు సభా కార్యక్రమాలను ఎందుకు అడ్డుకున్నారని ఆయన ప్రశ్నించారు.

## తమిళనాడులో 74 లక్షల ఓట్లు తొలగింపు

**మొదటిపేజీ తరువాయి** – తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగనున్న తరుణంలో ఓటర్ల జాబితా ప్రక్షాళన ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చింది. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం ఈరోజు తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అర్చనా పట్నాయక్ విడుదల చేశారు. తాజా జాబితా ప్రకారం రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 5.67 కోట్లుగా నమోదైంది. గతంలో ఉన్న 6.41 కోట్ల ఓటర్లతో పోలిస్తే, ఈ ప్రక్షాళనలో ఏకంగా 74 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించడం గమనార్హం. డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి పేర్లు, నివాసం మారుతున్న వారి వివరాలను క్షుణ్ణంగా వెరిఫై చేసిన తర్వాతే ఈ భారీ తొలగింపులు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. లింగ నిష్పత్తి పరంగా చూస్తే ఈసారి కూడా తమిళనాడులో మహిళా ఓటర్లే ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారు. మొత్తం 5,67,07,380 మంది ఓటర్లలో 2.89 కోట్ల మంది మహిళలు ఉండగా, 2.77 కోట్ల మంది పురుషులు, 7,617 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. డిసెంబర్ 19 నుంచి జనవరి 30 వరకు వచ్చిన లక్షలాది అప్లికేషన్లను పరిశీలించి, అర్హులైన కొత్త ఓటర్లను కూడా జాబితాలో చేర్చారు. ఈ వేసవిలో జరగబోయే ఎన్నికల కోసం ఈ జాబితానే కీలకం కానుంది.

## జూన్ 9 వరకు ఇళ్ల గణన!



**మొదటిపేజీ తరువాయి** – రెండో దశ జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో చేపడతారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం తొలి విడత జరిగే ఇండ్ల గణన (హౌజ్ లిస్టింగ్ ఆపరేషన్) రాష్ట్రంలో మే 11వ తేదీన ప్రారంభించి జూన్ 9 వరకు చేపట్టేందుకు ఏర్పాట్లు చేసినట్లు చీఫ్ సెక్రెటరీ రామకృష్ణరావు వివరించారు. హౌజ్ లిస్టింగ్‌కు కేంద్రం నిర్దేశించిన 34 ప్రశ్నల నమూనాను వివరించారు. రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జన గణన ప్రక్రియలో పాలుపంచుకుంటారు. పలు అంశాలపై చర్చ : భూసేకరణ, భూముల కేటాయింపులు, ఉద్యోగాల భర్తీ, రైతు భరోసా నిధుల విడుదలపై కూడా కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. 5 సాగునీటి ప్రాజెక్టులకు సవరించిన అంచనాలపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగుల ఆరోగ్య పథకం, యంగ్ ఇండియా స్కూళ్లకు భూముల కేటాయింపుపై, ధాన్యం సేకరణపైనా కేబినెట్‌లో చర్చించనున్నట్లు సమాచారం.

# ఎక్కువ మంది పిల్లలున్నా పోటీకి అవకాశం



**మొదటిపేజీ తరువాయి** – తొలగిస్తూ ప్రతిపాదనలు ఇస్తున్నామని అన్నారు. సవరణలు ప్రకారం ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు కలిగి ఉన్నా, ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులుగా పోటీ చేయటానికి అర్హులు అని రామానాయుడు వెల్లడించారు. ఆమోదం తెలిపిన అసెంబ్లీ: సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్న వారు కూడా పోటీ చేసే అవకాశం కల్పిస్తూ అసెంబ్లీ చట్ట సవరణ చేసింది. ఈ బిల్లును మంత్రి నిమ్మల ప్రవేశపెట్టగా తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ బలపరుస్తూ మాట్లాడారు. సాగునీటి సంఘాల ఛైర్మన్, వైస్ ఛైర్మన్ సభ్యులుగా పోటీ చేసే వారు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలుంటే అనర్హులుగా చేస్తూ 1997లో ప్రభుత్వం చట్టం చేసింది. అప్పట్లో జనాభా నియంత్రణ కోసం ఈ చట్టం అమలు చేశారని ఇప్పుడు మారిన పరిస్థితుల్లో జనాభా నిర్వహణకు ప్రాధాన్యం పెరిగిందని మంత్రి తెలిపారు. ఏపీలో సంతానోత్పత్తి రేటు 1997లో 3.7శాతం ఉండగా ఇప్పుడు 1.6కు పడిపోయిందని వృద్ధుల జనాభా రాష్ట్రంలో పెరుగుతున్న దృష్ట్యా ఇద్దరు పిల్లల నిబంధన తొలగిస్తున్నట్లు నిమ్మల వివరించారు. చర్చ అనంతరం నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య చట్ట సవరణ బిల్లుకు ఏపీ శాసనసభ ఆమోదం తెలిపింది. ఏపీ జైళ్లు, సంస్కరణ సర్వీసుల బిల్లు: జైల్లు, సంస్కరణల చట్టంలో సవరణలకు సంబంధించిన బిల్లును శాసనసభ ఆమోదించింది. హోంమంత్రి అనిత ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా ఎమ్మెల్యేలు కూన రవికుమార్, ధూళిపాళ్ల నరేంద్ర బలపరుస్తూ మాట్లాడారు. ఖైదీలకు జైలులో సౌకర్యాలు కల్పించటంతో పాటు క్షమాబిక్ష, ఉద్యోగ ఉపాధి అవకాశాలపై సూచనలు చేశారు. మంత్రి అనిత మాట్లాడుతూ వివిధ నేరాల్లో జైలుకు వచ్చిన ఖైదీలను సంస్కరించి వారి ప్రవర్తనలో మార్పు తెచ్చేందుకు వీలుగా చట్టంలో మార్పులు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా ఖైదీల పిల్లల కోసం జైలులో ప్రత్యేకంగా అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఖైదీల నేరచరిత్ర, ప్రవర్తన ఆధారంగా కేటగిరీలుగా విభజిస్తామని తెలిపారు. జైలులో ఉన్నప్పుడు వ్యవసాయంతో పాటు ఇతర వృత్తులు నిర్వహించేలా చర్యలు తీసు కుంటున్నామని వారు బయటకు వెళ్లాక కూడా ఉపాధి అవకాశాలు పొందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు.

# ప్రభుత్వ వైఫల్యమే కారణం



**మొదటిపేజీ తరువాయి** – వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఆయన, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆహార భద్రత అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లిందని జగన్ ఆరోపించారు. ఈ దారుణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి విషాదాలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ఇవి పునరావృతం కాకుండా తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. బాధితులందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్య శాఖ వెంటనే రంగంలోకి దిగాలని, అవసరమైతే నిపుణులైన వైద్య బృందాలను పంపాలని జగన్ కోరారు. ఆహార భద్రత తనిఖీలను కట్టుదిట్టం చేసి, పాల వంటి నిత్యావసరాలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని విజ్ఞప్తి చేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నగరంలోని లాలా చెరువు, చౌడేశ్వరి నగర్ ప్రాంతాల్లో గత రెండు రోజులుగా నలుగురు మరణించారు. మూత్రం రాకపోవడం (అనూరియా) లక్షణాలతో వీరు మృతి చెందగా, దీనికి కల్తీ పాలే కారణమని అనుమానిస్తున్నారు. ఆదివారం రాత్రి ఎస్. శేషగిరిరావు (72), రాధా కృష్ణమూర్తి (74) మరణించారు. అంతకుముందు మరో ఇద్దరు చనిపోయారు. ఈ నెల 15 నుంచి సుమారు 14 మంది అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నారు. బాధితులంతా ఒకే పాల వ్యాపారి వద్ద పాలు కొనుగోలు చేయడంతో కల్తీ జరిగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# బంగాల్‌ను 'సోనార్ బంగ్లా'గా మారుస్తాం

**మొదటిపేజీ తరువాయి** –

**టీఎంసీపై విమర్శలు**

గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీర్వాద బలంతో తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రైతుల సంక్షేమం నుంచి యువత కలలను నెరవేర్చడం వరకు, మహిళలను సాధికారపరచడం నుంచి సమాజంలోని ప్రతి వర్గాన్ని చేరుకోవడం వరకు తమ ప్రభుత్వ విధానాలు, నిరంతర ప్రయత్నాల సానుకూల ఫలితాలు నేడు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఈ క్రమంలో బంగాల్‌లో అధికారంలో ఉన్న టీఎంసీ సర్కార్‌పై మోదీ మండిపడ్డారు. "బంగాల్ ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేకపోయినా రాష్ట్రంలో దాదాపు 5 కోట్ల మంది ప్రజల చేత 'జన్ ధన్ యోజన' ఖాతాలు ఓపెన్ చేయించాం. 'స్వచ్ఛ భారత్ అభియాన్' కింద రాష్ట్రంలో 85 లక్షల మరుగుదొడ్లు నిర్మించాం. బంగాల్‌ను పాలిస్తున్న టీఎంసీ సర్కార్ పేదల జీవనోపాధిని లాక్కుంటోంది. మేము మాత్రం చిరు వ్యాపారులు, వ్యవస్థాపకులకు రూ. 2.82 లక్షల కోట్ల విలువైన రుణాలు అందించాం. 'అటల్ పెన్షన్ యోజన' కింద 56 లక్షల మంది సీనియర్ సీటిజెన్స్‌కు ఊరట కల్పించాం. 'ఉజ్వల యోజన' ద్వారా కోటి కుటుంబాలకు ఎల్‌పీజీ కనెక్షన్‌లను అందించాం. తద్వారా మాతృమూర్తులు, సోదరీమణులను పొగ నుంచి విముక్తి కల్పించాం.

**అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపాం!**

బంగాల్ రైతులు దేశం మొత్తానికి ఆహారం సరఫరా చేస్తున్నారని, కానీ తమ కుటుంబాలను పోషించడానికి వారు కష్టపడుతున్నారని మోదీ అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో 'కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా 52 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం చేస్తున్నామని అన్నారు. తద్వారా అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. "బంగాల్ దేశ ఆర్థిక వ్యవస్థ దిశను నిర్ణయించేది. పారిశ్రామిక అభివృద్ధిలో అగ్రగామిగా ఉండేది. కానీ నేడు ఈ అద్భుతమైన రాష్ట్రం దీనావస్థను చూసి నా మనసు బాధపడుతోంది. 6 దశాబ్దాల బుజ్జగింపు రాజకీయాల కారణంగా బంగాల్‌కు జరిగిన కోలుకోలేని నష్టాన్ని మాటల్లో వ్యక్తపరచలేం. ఓ వైపు యువత ఉపాధి లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తుంది. మరోవైపు రాష్ట్రంలోని మహిళలు తమకు భద్రత లేదని భావిస్తున్నారు. స్వామి వివేకానంద, రిషి అరబిందో కలలు కన్న బంగాల్ నేడు ఓటు బ్యాంకు రాజకీయాలు, హింస, అరాచకత్వంతో నిండిపోయింది" అని మోదీ పేర్కొన్నారు. అక్రమ చొరబాట్లు, మహిళలపై హింసతో బంగాల్ మునిగిపోయిందని మోదీ ఆరోపించారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో నేడు జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని, పేదల ముఖాల్లో చిరునవ్వులు వికసించాయని అన్నారు. బంగాల్‌లో కూడా ఈ అభివృద్ధి, పురోగతిని తాను తీసుకొస్తానని తెలిపారు. భరతమాత ముద్దుబిడ్డలు కలలు గన్న బంగాల్‌ను పునర్నిర్మిద్దామని పిలుపునిచ్చారు. 2026 నాటికి రాష్ట్రాన్ని వికసిత్ బంగాల్‌గా మారుస్తామని ప్రమాణం చేద్దామని అన్నారు. "మీకు సేవ చేసే అవకాశం నాకు లభిస్తే ప్రతి క్షణాన్ని మీ ముఖంలో చిరునవ్వు తీసుకురావడానికి ప్రయత్నిస్తాను. అవినీతి నుంచి ప్రజలను విముక్తి చేస్తాను. మహిళల భద్రత కోసం పాటుపడతాను. మన పిల్లలు (బంగాల్ యువత) ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. మత హింసకు గురైన మన శరణార్థ సోదర సోదరీమణులు సీఏఏ ద్వారా పౌరసత్వం పొందుతారు" అని మోదీ స్పష్టం చేశారు.

# కరెంట్ కష్టాలకు వాట్సాప్‌లో చెక్




**మొదటిపేజీ తరువాయి** – వేసవిలో విద్యుత్ సమస్యలకు సులభంగా చెక్ పెట్టేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ వినియోగదారులకు ఒక శుభవార్త అందించింది. అత్యాధునిక టెక్నాలజీతో కూడిన వాట్సాప్ చాట్‌బాట్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఈ సేవలను పొందడానికి వినియోగదారులు తమ ఫోన్‌లో -87124 41912- నంబర్‌ను సేవ్ చేసుకుని, వాట్సాప్‌లో 'హాయ్' అని సందేశం పంపితే సరిపోతుంది. ఈ చాట్‌బాట్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేయడం, వాటి ప్రస్తుత స్థితిని తెలుసుకోవడం, కరెంట్ బిల్లు వివరాలు, విద్యుత్ సరఫరా సమాచారం వంటి అనేక సేవలను సులభంగా పొందవచ్చు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో ఈ చాట్‌బాట్‌ను రూపొంది ంచామని, దీనివల్ల వినియోగదారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందుతాయని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. ఇటీవల కాలంలో కరెంట్ బిల్లుల పేరుతో సైబర్ మోసాలు పెరిగాయని ఆయన గుర్తుచేశారు. "మీ బిల్లు పెండింగ్‌లో ఉంది, వెంటనే చెల్లించకపోతే కనెక్షన్ కట్ చేస్తాం" అంటూ వచ్చే బెదిరింపు కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అలాంటి కాల్స్ చేస్తే ఆందోళన చెందకుండా, వెంటనే ఈ వాట్సాప్ చాట్‌బాట్ ద్వారా తమ అసలు బిల్లు వివరాలు సరిచూసుకోవాలని ఆయన వివరించారు. ప్రతి వినియోగదారుడు ఈ నంబర్‌ను సేవ్ చేసుకోవడం ద్వారా మోసాల బారిన పడకుండా తమను తాము కాపాడుకోవచ్చని ఫరూఖీ సూచించారు.

# ఆ విషయంలో బీఆర్ఎస్ ఫెయిల్ అయింది



**మొదటిపేజీ తరువాయి** – బీఆర్ఎస్ పూర్తిగా ఫెయిల్ అయిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగిన 'రైతు సంఘర్షణ' సభలో ఆమె మాట్లాడుతూ, తనకు జోగులాంబ అమ్మవారు సెంటిమెంట్ అని తెలిపారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఏ కార్యక్రమం మొదలైనా ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ జిల్లా నుంచి ఎక్కువగా ప్రారంభమయ్యేదని అన్నారు. కానీ భవిష్యత్తులో మనం ఏర్పాటు చేయబోయే పార్టీ మొదలు అన్నీ జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ప్రారంభం చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. ఇక్కడి నడిగడ్డ ప్రజలు నిజాయతీపరులని, అలాగే ఈ గడ్డపై నుంచి ఏ కార్యక్రమం ప్రారంభించినా జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని భావిస్తున్నానని అన్నారు. పరిశ్రమలకు కరెంట్ ఇస్తున్నారు కానీ కష్టపడి పనిచేసే రైతులకు ఇవ్వడం లేదని విమర్శించారు. జోగులాంబ అమ్మవారి దయతో గద్వాల జిల్లా నుంచే తెలంగాణ జాగృతి జైత్రయాత్ర ప్రారంభమైందని అన్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీని తాము గెలుచుకున్నామని వెల్లడించారు. కానీ వడ్డేపల్లిలో తాము గెలిచిన తర్వాత తమ వారిని అధికార పార్టీ వారు దగ్గరకు తీసుకున్నారని మండిపడ్డారు. అసలు గద్వాల ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని సవాల్ చేశారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని వారు ఎమ్మెల్యేగా ఉన్నారని మండిపడ్డారు. సమాధానం చెప్పకుంటే ఎమ్మెల్యే రాజీనామా చేయాలని సవాల్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తనను సస్పెండ్ చేస్తే ఆ మరుక్షణం తాను ఆ పార్టీ నుంచి వచ్చిన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని గుర్తు చేశారు. రాజకీయాల్లో నీతి, నిజాయతీ, ధైర్యం ఉండాలని వ్యాఖ్యానించారు. మన ప్రాంతం నుంచే నీళ్లు పోతున్నాయి కానీ మనకు మాత్రం అందడం లేదని అన్నారు. నడిగడ్డ ప్రాంతానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేసిందేమీ లేదని అన్నారు. ప్రభుత్వంలో ఎవరున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చేలా ప్రభుత్వాలతో పని చేయించడం కోసమే కొత్త పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరు ఏమిచ్చినా తీసుకోవాలని, కానీ పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. త్వరలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వస్తున్నాయని, అప్పుడు డబ్బులు ఇచ్చినా తీసుకోవాలని, కానీ మీకోసం కొట్లాడే జాగృతి అభ్యర్థులకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఆడబిడ్డలకు నెలకు రూ. 2,500, తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికలకు ముందు చెప్పిందని గుర్తు చేశారు. కానీ ఈ హామీలు ఇప్పటి వరకు నెరవేర్చలేదని అన్నారు.

# డీజీపీ గారూ... అవి ఫేక్ న్యూస్ క్లిప్పింగ్స్



**మొదటిపేజీ తరువాయి** – బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై తీవ్రంగా స్పందించారు. "పోలీసుల అంతు చూసేదాకా వదలబోము" అంటూ తన పేరిట ఓ ఫేక్ వీడియో క్లిప్ సర్క్యులేట్ అవుతుండటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో నిందితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ అండదండలు ఉన్నాయా? అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీని ట్యాగ్ చేస్తూ హరీశ్ రావు సోమవారం ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. "తెలంగాణ డీజీపీ గారూ, పోలీసులను, ప్రజలను రెచ్చగొట్టి, తప్పుదోవ పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగా కొన్ని ఫేక్ న్యూస్ క్లిప్పులను ప్రచారంలోకి వదులుతున్నారు. ఇది నేరుగా సంస్థాగత విశ్వసనీయతపై చేస్తున్న దాడి. ఈ విషయంలో తెలంగాణ పోలీసులు తక్షణమే చర్యలు తీసుకుంటారా? లేదంటే ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఇలాగే అడ్డుఅదుపు లేకుండా వదిలేస్తారా? ముఖ్యమంత్రి, హోంమంత్రి రేవంత్ రెడ్డి గారి కింద ఈ దుష్ప్రచారం చేస్తున్న వారికి రాజకీయ అండదండలు ఉన్నందువల్లే మీరు ఇలా ఎంపిక చేసుకుని మరీ మౌనంగా ఉంటున్నారా? పోలీసు శాఖ గురించి ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం" అంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## ఘనంగా శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

పాల్గొన్న నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23( వార్త సంధ్య) :** పాల్వంచ మండలం గుడిపాడు (రామచంద్రాపురం) గ్రామంలో శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వేద పండితులు, అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ఆలయానికి ఉన్న పురాతన చరిత్రను ప్రస్తావిస్తూ, అద్భుతంగా పునర్నిర్మాణం చేసి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్న శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ ఎన్. సురేష్ రెడ్డి (ఎన్ఎస్ఆర్) ను అభినందించారు. ఆలయ అభివృద్ధితో పాటు పరిసర గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ నూతన మేయర్ మూడ్ గణేష్, స్థానిక సిపిఐ నాయకులు, ప్రముఖులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం

సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేత



**మంథని ఫిబ్రవరి 23 (వార్త సంధ్య) :** మంథని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్,వైస్ చైర్మన్ సహేంధర్ రెడ్డి మరియు కౌన్సిలర్లు మొత్తం పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. శాలువాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సబ్బులు,నూనెలు,దుస్తుల కూలీ డబ్బులు ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలు తీసుకుంటూ నష్టపోతున్న ఎన్ఎంఆర్ కార్మికులను కాంట్రాక్టు లిస్టులో విలీనం చేయాలని,అలాగే ఈ మధ్యకాలంలో తీసుకున్న ఆరుగురు కార్మికులను కూడా కాంటాక్ట్ పద్ధతిలోకి తీసుకురావాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నూతన పాలకవర్గానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సలహాదారుడు చింతల గోవింద్,గౌరవాధ్యక్షుడు బూడిద గణేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్,యూనియన్ నాయకులు మల్లేష్,చందు,గట్టయ్య,జంపయ్య,అనిల్,రాజయ్య, భాగ్య,పోచమ్మ తదితరులు పాల్గొన్నారు

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి,జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23( వార్త సంధ్య) :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఎలిగేడు మండలం బుర్హాన్ మియాపేట్ గ్రామానికి చెందిన బి.సదయ్య తాను భూమి లేక కొంత మంది దగ్గర్నుంచి 185,187 సర్వర్ నెంబర్ లో గల 39 గుంటల



అసైన్మెంట్ భూమి కొనుగోలు చేశానని, తనయందు దయ తలిచి తన పేరు మీద పట్టా చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎలిగేడు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలి పారు. మంచిర్యాల జిల్లా మందమర్రి గ్రామానికి చెందిన నంది పుష్పలత శాంతినగర్ ఐటిఐ కాలనీ వీధి రోడ్డుపై ఇదివరకు ఫిర్యాదులు ఉన్నప్పటికీ చాటు మార్గంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఓదెల మండలం నాంసానిపల్లి గ్రామానికి చెందిన వి. పైడయ్య, తమ తండ్రి మరణించి మూడు సంవత్సరాలు అవుతుందని, వారి పేరు మీద ఉన్న పట్టా భూమి కి పట్టా పుస్తకం లేనందున జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక లక్ష ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని, ఫిబ్రవరి 23 (వార్త సంధ్య ) :** తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన సోమిశెట్టి వెంకటేశం కి 1 లక్ష ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. సోమిశెట్టి వెంకటేశం కి అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించి నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తశీ వీరికి 1 లక్ష ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు. అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ఆఫ్రో సంస్థ మోండలీజ్ కంపెనీల ఆధ్వర్యంలో
# యువత అభివృద్ధి కార్యక్రమము




**ఏలూరు జిల్లా, కామవరపుకోట, ఫిబ్రవరి 23 (వార్త సంధ్య) :** కోకో లైఫ్ సామాజిక అభివృద్ధి కార్యక్రమములో భాగంగా మోండలీజ్ కంపెనీ వారి ఆర్థిక సహకారముతో సోమవారం ఆఫ్రో (యాక్షన్ ఫర్ ఫుడ్ ప్రొడక్షన్) సంస్థ ద్వారా స్థానిక మోడరన్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కామవరపుకోట నందు యువత అభివృద్ధి కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో రోడ్డు భద్రత, సైబర్ నేరాలు మరియు మాదక ద్రవ్యాల నియంత్రణ వంటి పలు అంశాలపై అవగాహన కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన తడికలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ వైద్యాధికారిణి డా. బీబీజాన్ మాట్లా డుతూ యువత మత్తు పదార్థాలు, దూమపానం, మద్యపానం వంటి చెడు వ్యసనాలు బారినపడి ఎంతో భవిశ్యత్తు ఉన్న తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తద్వారా చిన్నవయస్సులోనే మరణాల




పాలవుతున్నారని కాబట్టి వీటికి సాధ్యమైనంతవరకు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని తెలియచేసారు. మహిళా హెడ్ కానిస్టేబుల్ నాగమణి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాలు ఎక్కువగా నమోదవుతున్నాయని కాబట్టి సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకొని మోసపోవద్దని డిజిటల్ అరెస్ట్ వంటి నకిలీ ఫోన్ కాల్స్ వస్తే వెంటనే సైబర్ సెల్ నకు తెలియచేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ యువత అతి వేగంగా వాహనాలను నడిపి ప్రాణాలు కోల్పోవద్దని రోడ్డు నియమ నిబంధనలను పాటించి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ఆడమిల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ జి కేశవరావు, ఆఫ్రో సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ పి విజయ ప్రసాద్, ఏరియా ఫీల్డ్ ట్రైనర్స్ వై రాజేష్ , బి జ్యోతి , కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎం. మల్లేశ్వరరావు, ఐ క్యూ ఐ సి కోఆర్డినేటర్ డా. జి శ్రీనివాసరావు, లెక్చరర్లు విద్యార్థిని, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో యువత అభివృద్ధికి సంబం దించిన ఇటువంటి మరిన్ని కార్యక్రమాలను పలు కళాశాలల్లో నిర్వ హిస్తామని ఆఫ్రో సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ పి విజయ ప్రసాద్ తెలియ చేసారు.

# గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్ గా 'హైదరాబాద్

రెడీ టూ వర్క్ ఫోర్స్' గా తెలంగాణ యువత

ఆవిష్కరణలకు ఊతమిచ్చే ఇన్నోవేషన్ ఎకో సిస్టం

ది హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్'

ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు




**మంథని, ఫిబ్రవరి 23 (వార్త సంధ్య) :** ఐటీ మాత్రమే కాకుండా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్, ఏరో స్పేస్, మాన్యుఫ్యాక్చరింగ్, ఫిన్ టెక్, డీప్ టెక్, రిటైల్ తదితర రంగాల్లోనూ హైదరాబాద్ ను 'గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్'గా మార్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. అందుకోసం..పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా తీర్చిదిద్దడం, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే గ్లోబల్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సోమవారం నానక్ రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో అంతర్జాతీయ బీమా దిగ్గజం హార్ట్ ఫోర్డ్ 1.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 1200 మంది ఉద్యోగుల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన 'ది హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... అంతర్జాతీయ విస్తరణలో భాగంగా రెండు శతాబ్దాల ఘన చరిత్ర కలిగిన హార్డ్ ఫోర్ట్ హైదరాబాద్ ను ఎంపిక చేసుకోవడం



ఇక్కడి ప్రతిభకు, డిజిటల్ ఇంజనీరింగ్‌లో మన నాయకత్వానికి దక్కిన గుర్తింపుగా భావిస్తున్నామన్నారు. ఈ కేంద్రం ద్వారా ఏఐ, రిస్క్ ఇంటెలిజెన్స్‌తో కూడిన ఆధునిక బీమా రంగంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరుగుతుందన్నారు. నగరంలో ఇప్పటికే 400కు పైగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు(జీసీసీ) సేవలు అందిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో మారియట్, మెక్‌డొనాల్డ్స్, యూబీఎస్, డాజన్, వాన్‌గార్డ్, ఎలీ లిల్లీ, హెచ్ సీఏ హెల్త్ కేర్, సిటిజన్స్ బ్యాంక్ లాంటి దిగ్గజ సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయన్నారు. వీటిని కేవలం బ్యాక్ ఎండ్ ఆపరేషన్స్‌కు మాత్రమే పరిమితం చేయకుండా... గ్లోబల్ వాల్యూ సెంటర్లుగా మార్చేలా అవసరమైన వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. పారదర్శక పాలన, సమర్థవంతమైన నాయకత్వం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో సంస్కరణలు, ఆధునిక డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి తదితర అంశాలు హార్ట్ ఫోర్డ్ లాంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తెలంగాణను తమ గమ్యస్థానంగా ఎంచుకునేందుకు దోహదపడుతున్నాయన్నారు. తాజాగా ప్రారంభించిన ఈ కార్యాలయం యూఎస్ లోని హార్ట్ ఫోర్డ్, చికాగో, షార్లెట్, కొలంబస్ లో ఉన్న టెక్నాలజీ కేంద్రాలకు అనుబంధంగా పని చేస్తూ... ఏఐ, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, అడ్వాన్స్డ్ టెక్నాలజీ డెవలప్ మెంట్ పై దృష్టి సారిస్తూ 'ఇంజనీరింగ్ ఎక్స్ లెన్స్ హబ్ ' గా పని చేస్తుందని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. కార్యక్రమంలో హార్ట్ ఫోర్డ్ ప్రెసిడెంట్ మోరిస్ టూకర్, చీఫ్ మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ క్లైర్ బర్న్స్, సీఐవో శేఖర్ పన్నాల, హార్ట్ ఫోర్డ్ ఇండియా ఎండీ అండ్ హెడ్ సూర్య తమ్మిరాజు, సీటీవో ఇమ్రాన్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడల్లో
# మెరిసిన పోలీస్ క్రీడాకారులు

పోలీస్ కమిషనర్ అభినందనలు

ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహిస్తామని రామగుండం

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 (వార్త సంధ్య) :** క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ గ్రౌండ్స్‌లో హోరాహోరీగా నిర్వహించబడిన క్రీడోత్సవాలు రెండు రోజుల క్రితం ముగిశాయి.ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అభినందించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై, పతకాలు సాధించిన క్రీడాకారులను వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచినందుకు క్రీడాకారులను అభినందించారు. క్రీడలకు సమయం కేటాయించే పోలీస్ అధికారులకు పూర్తి స్థాయి సహకారం అందించబడుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి శాఖకు మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రీడల్లో విజయం సాధించడం క్రమశిక్షణ, సమన్వయం మరియు నిరంతర సాధన వల్లే సాధ్యమని పేర్కొంటూ,శాఖ తరపున క్రీడాకారులకు అన్ని విధాల మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని, విధి నిర్వహణలో క్రీడాస్ఫూర్తి ఎంతో అవసరమని తెలిపారు.4వ తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ మీట్-2026 లో కాళేశ్వరం జోన్ నుండి 150 మంది పాల్గొనగా,అందులో 30 మంది క్రీడాకారులు 23 పతకాలు సాధించారు. అందులో బంగారు పతకాలు -7, వెండి పతకాలు 8, కాంస్య పతకాలు 8 ఉన్నాయి. రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు చెందిన 15 మంది క్రీడాకారులు, ములుగు జిల్లా నుండి 5 మంది, కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి 6 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి 4 మంది పతకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ కృష్ణ, ఆర్ఐ లు శేఖర్, పెద్దన్న, సీసీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విజయవాడ పార్లమెంట్ అనుబంధ కమిటీలపై సమీక్షా సమావేశం



**తిరువూరు ఫిబ్రవరి 23 (వార్తసంధ్య ) :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విజయవాడ పార్లమెంట్ అనుబంధ కమిటీల ఏర్పాటుకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ గారు మరియు విజయవాడ పార్లమెంట్ జోనల్ కోఆర్డినేటర్ సత్యనారాయణ రాజు గారు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో గౌరవ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు గారు పాల్గొని విజయవాడ పార్లమెంట్ పరిధిలోని అనుబంధ కమిటీల ఏర్పాటు, వాటి బలోపేతం, మరియు తిరువూరు నియోజకవర్గ స్థాయి కమిటీల సమన్వయం అంశాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో చురుకైన నాయకత్వం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు గారు, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ గారు తదితరులు పాల్గొన్నారు.పార్టీ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా కమిటీలను సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని నాయకులు అభిప్రాయపడ్డారు.

## పాత పాల్వంచ ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం


### 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి

### భర్త కొత్వాల తోపాటు పాత పాల్వంచలో విస్తృతంగా పర్యటించిన విమలాదేవి



**కొత్తగూడెం కార్పొరేషన్ ఫిబ్రవరి 23 (వార్త సంధ్య) :** పాల్వంచ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు - రోడ్లు, డ్రైన్లు, పారిశుధ్యం, మంచి నీటి సరఫరా, స్ట్రీట్ లైటింగ్ వంటి వసతులు కల్పన కు కృషి చేస్తానని 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. తన భర్త రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో కలిసి పాత పాల్వంచ లోని రజక బజార్, ముదిరాజ్ బజార్ లలో విమలాదేవి విస్తృతంగా పర్యటించారు. శానిటేషన్, ఎలక్ట్రికల్, వాటర్ సప్లై, మిషన్ భగీరథ సిబ్బందితో పర్యటించి, ప్రజా సమస్యల పరిష్కారానికై సమాలోచనలు జరిపారు. ఈ సందర్భంగా విమలాదేవి మాట్లాడుతూ తానెప్పుడూ ప్రజాసమస్యల పరిష్కారానికై ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, వార్డ్ ఆఫీసర్ చందార్కార్, కాంగ్రెస్ నాయకులు వాసుమల్ల సుందర్ రావు, సయ్యద్ యాకుబ్, నిమ్మల మల్లిఖార్జున్, షేక్ ఖాజామియా, షేక్ కరీం, నిమ్మల వెంకట్రావు, పెంకి శ్రీను, ధర్మరాజుల రమేష్, డీవి, సయ్యద్ వజీర్, ధర్మరాజుల సాయిబాబు, ముదిగొండ శ్రీను, ప్రభాకర్, ముదిగొండ నాగేశ్వరరావు, కుసుమరాజుల సరవయ్య, కుసుమరాజుల కృష్ణ, బూసి శ్రీను, తిరుమలరావు, కిషోర్, యడ్ల ముత్యం, నిమ్మల గోపాలకృష్ణ, నిమ్మల పురుషోత్తమ్, సాంబశివరావు, ఉషా కిరణ్, నిమ్మల మోహన్, బొడ్డు రాములు, బొందిల బాలు, షేక్ యాకుబ్, బండారు తేజ, బొమ్మకంటి సంపత్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## పిఎంజెజెబివై చెక్కు అందజేసిన రాయికల్ యూనియన్ బ్యాంకు మేనేజరు నరేష్ ...



**రాయికల్ ఫిబ్రవరి 23(వార్త సంధ్య):** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోనీ కొత్తపేట గ్రామానికి చెందిన టి.రాజేందర్ పిఎంజెజెబివై భీమా పథకం ₹436 రూపాయల ప్రీమియం ను ఆర్థిక అక్షరాస్యత కేంద్రం-మేడిపల్లి వారిచే పిఎంజెజెబివై పథకంలో చేరగా మరణించిన విషయాన్ని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ నాగేంద్రప్రసాద్ తెలుసుకొని సంబంధిత పత్రాలను యూనియన్ బ్యాంకు మేనేజర్ నరేష్ అందజేయగా ఆయన క్లెయిమ్ ప్రాసెస్ చేయించి అట్టి 2లక్షల రూపాయల భీమా క్లెయిమ్ చెక్కు డబ్బులను నామినిగా ఉన్న అతని భార్య లహరి కి అందజేశారు.అనంతరం మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు పిఎం ఎస్ బి వై, పిఎంజెజెబివై ప్రభుత్వ భీమా పథకాలలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు సిబ్బంది,ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మేడిపల్లి కౌన్సిలర్లు నాగేంద్రప్రసాద్,నవీన్,మేఘమాల తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష భయం నివారణపై అవగాహన కార్యక్రమం.



**టేకులపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23: (వార్త సంధ్య):** టేకులపల్లి, లైన్స్ క్లబ్ ఆఫ్ టేకులపల్లి వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష భయం నివారణపై అవగాహన మరియు ప్రేరణాత్మక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మణుగూరు జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ సత్య ప్రకాష్ హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక ఉపన్యాసం అందించారు. పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమేనని, భయాన్ని దూరం చేసి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు.లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రాంతీయ అధ్యక్షుడు సాతులూరి సత్యనారాయణ విద్యార్థులకు మానసిక ధైర్యం పెంపొందించుకోవాలని, ఒత్తిడిని సానుకూల ఆలోచనలతో అధిగమించాలని సూచించారు. టేకులపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కేస వేణుగోపాలరావు అధ్యక్షత వహించగా, కార్యదర్శి తోటకూరి సందీప్ కుమార్ కార్యక్రమ లక్ష్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మెంబర్స్ బ్రహ్మాచారి, పుణ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదకుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలి

### పేద ఇంటి ఆడబిడ్డలకు ప్రభుత్వ భరోసా అభినందనీయం

### ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

### రూ.1.98కోట్ల విలువైన సంక్షేమ చెక్కులు అందించిన ఎమ్మెల్యే



**కొత్తగూడెం కార్పొరేషన్ ఫిబ్రవరి 23(వార్త సంధ్య) :** నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, పేద వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం భారీ ఎత్తున సంక్షేమ ఫలాలను పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాలకు చెందిన 168 మంది లబ్ధిదారులకు రూ. 1.68 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ



ముబారక్ చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో ఒకే దఫాలో పెద్దమొత్తంలో 307 మందికి కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు మంజూరుకావడం హర్షణీయమన్నారు. అనంతరం, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ చికిత్స పొందిన 72 మంది బాధితులకు రూ. 30.75 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూడా అందజేశారు. ప్రజాపక్షం వహించే నాయకుడిగా, నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ సాయం అందే వరకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యతని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా పథకాలను అందజేస్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలితకుమారి, తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణప్రసాద్, నాగరాజు, కార్పొరేటర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ

### ఇంటర్ పరీక్షల కోసం 22 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

### ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి

### పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి

### ఇంటర్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23( వార్త సంధ్య ) :** పెద్దపల్లి జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్ లు జె. అరుణ శ్రీ, డి. వేణు లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు



చేయాలని అన్నారు . జిల్లాలో జనరల్, వోకేషనల్ కలిపి మొత్తం 10367 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని, వీరి కోసం 22 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని, పరీక్ష కేంద్రాలలో కొంతమంది ముందస్తుగానే సెల్ ఫోన్లు, స్టడీ మెటీరియల్ పెట్టుకునే అవకాశం ఉంటుందని, పరీక్షల కంటే ముందే పూర్తి స్థాయిలో పరీక్ష కేంద్రాన్ని ఒకసారి చెక్ చేసుకోవాలని కలెక్టర్ చూపించారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల వరకు ఎటువంటి పార్కింగ్ పెట్టవద్దని కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్న పత్రాల కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని, ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కల్పన, పెద్దపల్లి ఆర్డిఓలు గంగయ్య, సురేష్,ఏసీపీ జి. కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్ ,రమేష్ సంబంధిత అధికారులు, చీఫ్ సూపరెండెంట్ లు,తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ రెండవ ఫేజ్ రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 వార్త సంధ్య) :** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్' రహదారి భద్రతా కార్యక్రమం రెండవ ఫేజ్ లో భాగంగా సోమవారం బసంతనగర్ టోల్‌గేట్ వద్ద భారీ వాహన డ్రైవర్ల కు రహదారి ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల పాటింపు మరియు క్రమశిక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ వాహనాల కారణంగా సంభవించే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, డ్రైవర్లలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను పెంపొందించడం ప్రధాన ఉద్దేశ్యంగా లేన్ క్రమశిక్షణ లో భాగంగా భారీ మరియు నెమ్మదిగా నడిచే వాహనాలు ఎల్లప్పుడూ రహదారికి ఎడమ వైపు లేన్‌లోనే ప్రయాణించాలి. లేన్‌లను క్రమబద్ధంగా పాటించడం ద్వారా ట్రాఫిక్ సాఫీగా సాగడమే కాకుండా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలపడం జరిగింది అదేవిదంగా ఓవర్‌టేకింగ్ నిబంధనలు వాహనాలను అధిగమించేటప్పుడు కేవలం కుడి వైపు నుండి మాత్రమే ఓవర్‌టేకింగ్ చేయాలని, ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధనలకు విరుద్ధం మాత్రమే కాకుండా అత్యంత ప్రమాదకరమని, ముందున్న వాహనాన్ని దాటే ముందు తగినంత దూరం, భద్రతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను, ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని డ్రైవర్లకు వివరించారు. ట్రాఫిక్ పోలీసులు భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తూ, రహదారులపై భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సీఐ అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ఐ రాజా వర్ధన్, లారీ డ్రైవర్స్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అజోల్లా తొట్టి ఏర్పాటు: రైతులకు లాభదాయకం



**టేకులపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 22: (వార్త సంధ్య):** టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన అజోల్లా తొట్టి నిర్మాణం నందు హజుల్లా విత్తనాలను చల్లడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీవో కుమారి బైరు మల్లేశ్వరి మాట్లాడుతూ, అజుల్లా పెంపకం వలన రైతులకు చాలా లాభదాయకంగా ఉంటుందని, అజో ల్లో ను పాడి పశువులకు, కోళ్లకు, మేకలు, గొర్రెలకు దానంగా ఉపయోగించవచ్చు అని తెలిపారు.ఈ తొట్టి నిర్మాణం కోసం ఉపాధి హామీ పథకంలో 18000 మంజూరు చేయబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు ఉపాధి హామీ ఏ పి వో శ్రీనివాస్, ఇ సి తిరుపతయ్య మరియు సాంకేతిక సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలు ప్రశాంత్, మహేష్, ఉమామహేశ్ లు, మరియు రైతులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా గాయత్రీ మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం





**దుబ్బాక ప్రతినిధి ఫిబ్రవరి 23 (వార్త సంధ్య ) :** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రామక్కపేట పరిధిలో వేద గాయత్రి రుషి పరివార్ ట్రస్ట్ (విజిఆర్పి), ఎస్ఎస్‌వై ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ గాయత్రీ మాత దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు.మూడు రోజులపాటు నిర్వహించిన ఈ మహోత్సవంలో విశేష పూజలు, కీర్తనలు, భజనలు, మంటప దేవతా పూజలు, హోమాలు, ఉపనిషత్ పారాయణం, చిన్నారుల భక్తి గీతాల నృత్యాలు, కత్తి యుద్ధ ప్రదర్శనలు, భక్తి ప్రవచనాలు వంటి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మహోత్సవం చివరి రోజు ఆదివారం 54 యజ్ఞ కుండలాల వద్ద 216 జంటలతో శ్రీ విశ్వ గాయత్రీ హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు



తీర్థప్రసాదాలతో పాటు సేంద్రీయ పద్ధతిలో పండించిన కూరగాయలతో వండిన అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. దేవాలయ నిర్మాణంలో భక్తులు తమ వంతు సహకారం అందించాలని ఆలయ ట్రస్టీ సభ్యుడు మనోజ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్, కౌన్సిలర్లు వనం రమేష్, నందాల శ్రీకాంత్, సర్పంచ్ కొండ విఠోబా, వ్యాపారవేత్త చింతరాజు తదితరులు హాజరయ్యారు. భక్తుల నినాదాలు, వేద మంత్రోచ్చారణల మధ్య గాయత్రీ మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా ముగిసింది.

## పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ ఎస్సై కిచ్చిన అవార్డును రద్దు చేయండి



**కృష్ణాజిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23 వార్త సంధ్య :** ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ అర్జున కు 2026 జనవరి 26న ఇచ్చిన ఉత్తమ అవార్డుపై విచారణ జరిపించి రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ వారికి యానాల కోటేశ్వరరావు కోరారు.ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పోలీస్ సర్కిల్ పరిధిలో పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్కు సబ్ ఇన్స్పెక్టర్గా అర్జున నిబంధనలకు విరుద్ధంగా పనిచే స్తున్నారని పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పేర్కొన్నారు. సబ్ ఇన్స్పెక్టర్గా అర్జున మండల పరిధిలో మత్తు పదార్థాల విక్రయాలు మట్టి మరియు ఇసుక అక్రమ రవాణాలకు అనధికార అనుమతులను జారీ చేయడం. కొందరు దళారీలను ఏర్పాటు చేసుకుని పైరవీలకే ప్రాధాన్యకి ఇవ్వటం వలన సామాన్య ప్రజలతో పాటు రైతాంగం కూడా తీవ్ర ఇబ్బందులను పడుతున్నారని తెలిపారు . సబ్ ఇన్స్పెక్టర్ అర్జున నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని వారిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పాటు పోలీసు శాఖలో కూడా అనేక రకాల ఫిర్యాదులు విచారణలో ఉన్నప్పటికీ ఉత్తమ అవార్డు కు ఎంపిక చేయటం లో కూడా ఉన్నతాధికారులను మభ్య పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ అవార్డు ఎంపికపై విచారణ జరిపించి తక్షణమే అవార్డులు వెనక్కి తీసుకోవాలని కోరారు.

# మణుగూరులో నిద్ర మాను వృక్షాల నరికివేతపై అటవీ శాఖ స్పందించాలి

**కొత్తగూడెం జిల్లా ఫారెస్ట్ ఏవో కె.యస్. ఎన్ మూర్తి కి ఫిర్యాదు చేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23 (వార్త సంధ్య) :** మణుగూరు ఏరియాలో నిద్రమాను వృక్షాల నరికివేత పై అటవీ శాఖ స్పందించాలని కోరుతూ సోమవారం నాడు జిల్లా ఫారెస్ట్ ఏవో కె ఎస్ ఎన్ మూర్తి కి ఫిర్యాదు చేసినట్లు మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సుమారు యాభై సంవత్సరాలు వయసున్న సింగరేణి ప్రారంభ దిశలో నాటిన నిద్రమాను వృక్షాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా నరకించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని. కాండం మరియు కొమ్మలు మాయం చేశారనీ ఆయన ఆరోపించారు, వీటి మీద విచారణ చేసి హరిత చట్టం ప్రకారం వారి మీద తగు చర్యలు తీసు కోవాలని కోరారు . ఈ విషయంపై అటవీ శాఖ స్పందించకపోతే గ్రీన్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించనున్నట్లు తెలిపారు అంతేకాకుండా పీవీ కాలనీలో అనుమతి లేకుండా నరికించిన ఇతర వృక్షాలపై కూడా విచారణ జరిపించి చెట్లను నక్కకుండా పర్యావరణ పరిరక్షణ తగు చర్యలు చేపట్టాలని కోరారు.

# జైన్ సాధువుల ఆశీస్సులు పొందిన ఎంపీ కేశినేని శివనాథ్

**జైన్ తేరాపంత్ భవన్ కు జైన్ సాధువులు రష్మీమునిశ్రీ, శివయుష్ మునిశ్రీ రాక**



**కృష్ణాజిల్లా బ్యూరో ఫిబ్రవరి 23 వార్త సంధ్య :** జిల్లా పరిధిలోని,విజయవాడ గురునానక్ కాలనీలోని జైన్ తేరాపంత్ భవన్‌కు విచ్చేసిన జైన్ తేరాపంత్ ఆచార్య మహాశ్రమణ్ శిష్యులు రష్మీమునిశ్రీ, శివయుష్ మునిశ్రీలను సోమవారం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు.రాజస్థాన్ నుంచి దేశవ్యాప్తంగా పాదయాత్ర చేస్తూ విజయవాడకు చేరుకున్న జైన్ సాధువులను ఎంపీ కేశినేని శివనాథ్ జైన్ తేరాపంత్ భవన్‌లో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సాధువులు అహింస, సద్గుణాలు, దురాలవాట్ల నివారణపై ఆధ్యాత్మిక బోధనలు అందించారు.ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువల పెంపొందనకు జైన్ సాధువుల సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. వారి పాదయాత్రలు ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంచుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జైన్ సమాజ ప్రముఖులు దినేష్ జైన్, శ్యామ్ సుఖా, జగదీష్ జైన్, మనోజ్ పుగ్లియా, రాజ్‌కుమార్ బైడ్, సంగీత దుగర్, సందీప్ కోఠారి, టిడిపి నాయకులు పీతా బుజ్జిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన తెలుగు తేజం ఎర్రన్నాయుడు

**ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి ఎర్రన్నాయుడు జయంతి కార్యక్రమం**

**ఎర్రన్నాయుడు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన టిడిపి నేతలు**



**కృష్ణాజిల్లా బ్యూరో ఫిబ్రవరి 23 వార్త సంధ్య :** జిల్లా పరిధిలోని,విజయవాడ,టిడిపి సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి కార్యక్రమం సోమవారం గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో జరిగింది. టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్ , ఏపీ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ లతో పాటు టిడిపి నాయకులు ఎర్రన్నాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన తెలుగు తేజం ఎర్రన్నాయుడు అందరి వాడంటూ దివంగత టిడిపి నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు సేవలను కొనియాడారు. రాజకీయాల్లోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగిన కొద్దిమందిలో ఎర్రన్నాయుడు ఒకరని పేర్కొన్నారు.. సుదీర్ఘ కాలంపాటు శ్రీకాకుళం ఎంపీగా పదవీ బాధ్యతలు చేపట్టి...కేంద్ర మంత్రిగా వ్యవహరించారని , మూడు దశాబ్దాల పాటు గెలుపోటములతో సంబంధం లేకుండా రాజకీయాల్లో రాణించారని గుర్తుచేశారు. రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి తుదిశ్వాస విడిచే వరకు తెలుగుదేశంలోనే వుండి ప్రజా సేవలోనే గడిపిన ఎర్రన్నాయుడు స్ఫూర్తి అందరికీ ఆదర్శమన్నారు. నిత్య కృషీవలుడిగా పేరుపొందిన ఎర్రన్నాయుడ్ని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాదిగాని గురునాథం, యెర్నేని వేదవ్యాస్, పామర్తి కిషోర్ బాబు , జి.వి.నరసింహారావు, అబీద్ హుస్సేన్, కామా వెంకట నరసింహారావు, టిడిపి మహిళ నాయకులు సయ్యద్ గౌసియా, నాగరత్నంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**

**రూ.45 లక్షల ఎంపీపీ నిధులతో వసతుల ఏర్పాటుకు శంకుస్థాపన.**



**కృష్ణాజిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23, (వార్త సంధ్య):** మైలవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు.ఇబ్రహీంపట్నం మండలంలోని దాములూరు గ్రామంలో రూ.20 లక్షల మండల పరిషత్ నిధులతో నిర్మించనున్న తాగునీటి పైపులైన్ నిర్మాణానికి, చిలుకూరు గ్రామంలో రూ.25 లక్షల మండల పరిషత్ నిధులతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ కృష్ణా నది పరివాహక ప్రాంతం పక్కనే ఉన్నప్పటికీ దాములూరు గ్రామంలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ఇక్కడ రూ.20 లక్షలతో తాగునీటి పైపులైన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. రానున్న వేసవి దృష్ట్యా కూడా ఇక్కడ పైపులైన్ నిర్మాణం అనివార్యమన్నారు.చిలుకూరు గ్రామంలో ప్రజల చిరకాల వాంఛ అయిన పక్కా డ్రైనేజ్ నిర్మాణానికి రూ.25లక్షలతో చర్యలు చేపట్టినట్టు వెల్లడించారు. స్వచ్ఛంధ్ర-స్వర్ణాంధ్ర లక్ష్యంతో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే ప్రధాన ధ్యేయంతో కృషి చేస్తునట్లు పేర్కొన్నారు. ఆయా పనులకు నిధులు మంజూరు చేసిన ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న ని, పాలకవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఐఎల్పీఏ మహిళా న్యాయవాదుల మహాసభ ఫిబ్రవరి 28న నిర్వహణ

**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23 (వార్తా సంధ్య) :** ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐఎల్పీఏ) ఆధ్వర్యంలో మహిళా న్యాయవాదుల సాధికారత లక్ష్యంగా "ఐఎల్పీఏ ఉమెన్ అడ్వకేట్స్ కన్వెన్షన్ 2026" ఈ నెల 28న హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు కొత్తగూడెం బార్ కౌన్సిల్ మహిళా న్యాయవాదులు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ సమీపంలోని ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా), విశ్వేశ్వరయ్య భవన్ లో కార్యక్రమం జరగనుంది. జెండా ఆవిష్కరణతో ప్రారంభం ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ఐఎల్పీఏ జెండా ఆవిష్కరణ జరుగుతుంది. అనంతరం ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 10 నుంచి 12.30 వరకు ప్రారంభ సమావేశం జరుగుతుంది. ముఖ్య అతిథులు ఈ మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క హాజరవుతారు. గౌరవ అతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తిరుమలాదేవి ఈడ, విశిష్ట అతిథిగా వీరనారి చాకలి ఇలమ్మ మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్




ప్రొఫెసర్ బి. విజయలక్ష్మి పాల్గొంటారు. ముఖ్య నాయకులు హుస్సేన్ ఖాన్, మల్లెల ఉషారాణి గారు, టి లక్ష్మీదేవి , టి రేణుక, ఎన్ రవికుమార్, ప్రసంగించనున్నారు. మూడు ముఖ్య సెషన్లు మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు జరిగే మొదటి సెషన్లో భారత న్యాయవ్యవస్థలో పితృస్వామ్య స్వభావం మహిళా న్యాయమూర్తులు, అడ్వకేట్లు, ప్రజా అభియోగాధికారులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు పరిష్కారాలు అనే అంశంపై చర్చ ఉంటుంది. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు రెండో సెషన్లో అడ్వకేట్ల రక్షణ చట్టం అవసరం మహిళా న్యాయవాదుల ప్రత్యేక సమస్యలు అనే అంశంపై చర్చించనున్నారు. సాయంత్రం 4.30 నుంచి 6 గంటల వరకు మూడో సెషన్లో మహిళా న్యాయమూర్తులు, ప్రజా అభియోగాధికారులకు అనుపాతిక రిజర్వేషన్లు, కోటాలో కోటా అమలు అవసరం వంటి అంశాలపై చర్చ జరగనుంది. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ది ప్రాక్టికల్ అడ్వకేట్ సివిల్ ప్లీడింగ్స్, డ్రాఫ్టింగ్ అండ్ కోర్ట్ రూమ్ ప్రాక్టీస్ గైడ్ పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. మహిళా సాధికారత లక్ష్యం సమాజంలో మహిళల ప్రాతినిధ్యం పెంపు, న్యాయరంగంలో లింగ సమానత్వం సాధన, మహిళా న్యాయవాదుల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఈ మహాసభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళల ఐక్యత, న్యాయ అవగాహన, హక్కుల సాధన దిశగా ఈ సదస్సు కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐఎల్పీఏ పిలుపునిచ్చింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ లక్కినేని సత్యనారాయణ,, జీవీకే, మనోహర్, వి పురుషోత్తమరావు, బాబురావు, విజయ్ కుమార్, రాజేశ్వరరావు, మల్లెల ఉషారాణి, ఎస్ భానుప్రియ, ఎ పార్వతి,, మనోరమ, గుమ్మడి శాంత, అన్నపూర్ణ, నీలవేణి, స్వప్న, శోభా,భార్గవి, సరిత, ఉమ, నాగ స్రవంతి, షామిలి, సవిత, శ్వేత, హరిత, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధి పనుల కోసం రాజ్యసభ నిధుల నుంచి రూ.50 లక్షలు మంజూరు

**హర్షం వ్యక్తం చేసిన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23 (వార్త సంధ్య) :** జిల్లా అభివృద్ధి పనుల నిమిత్తం మాజీ కేంద్ర మంత్రివర్యులు, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి తన రాజ్యసభ నిధుల నుంచి సుమారు రూ.50 లక్షలు మంజూరు చేయించినట్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో రాజ్యసభ సభ్యురాలిగా ఉన్న సమయంలో కూడా రేణుకా చౌదరి నిధుల ద్వారా కోట్ల రూపాయలు తీసుకొచ్చి కొత్తగూడెం నియోజకవర్గంలో మారుమూల రోడ్లు సహా అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం మరోసారి కొత్తగూడెం నియోజకవర్గానికి సుమారు రూ.50 లక్షలు మంజూరు చేయించామని తెలిపారు. అలాగే కార్యకర్తల అభ్యర్థన మేరకు పినపాక మరియు అశ్వరావుపేట నియోజకవర్గాల్లోని మారుమూల ప్రాంతాలకు కూడా కొంత నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. జిల్లా ప్రజల తరఫున రేణుకా చౌదరి కి కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ఆశీస్సులతో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని పసుపులేటి వీరబాబు స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే తన ధ్యేయమని, అవసరమైన నిధులు సాధించేందుకు మేడం గారు, ముఖ్యమంత్రి గారితో చర్చించి జిల్లాకు మరిన్ని నిధులు తీసుకువస్తానని తెలిపారు.

# కొత్తగూడెంలో కొలువుదీరిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు

**ప్రమాణ స్వీకారం చేయించిన మున్సిపల్ కమిషనర్ సుజాత**



**కొత్తగూడెం కార్పొరేషన్, ఫిబ్రవరి 23 (వార్త సంధ్య):** కూనంనేని సాంబశివరావు, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి సమక్షంలో కొత్తగూడెం కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికైన 8 మంది కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ కమిషనర్ కె. సుజాత చేత వేల్పుల వీరమ్మ, మల్హోత్రా సాగర్, భీమా శ్రీవల్లి, గుగులోత్ రాంబాబు, మల్లెల స్వప్న, సింధు తపస్వి, బత్తుల మధుచంద్, గుణ చరిత్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం బీఆర్ఎస్ కార్పొరేటర్లను ఆ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 8 మంది కార్పొరేటర్లకు శాలువాలు కప్పి, పూల బొకేలు అందజేసి అభినందించారు. అలాగే ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మేయర్ మూడ్ గణేష్‌లను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, సయ్యద్ ఇస్మాయిల్, బీమా శ్రీధర్, మల్లెల రవిచంద్ర, కాంపెల్లి కనకేష్, కొట్టి వెంకటేశ్వర్లు, బొమ్మిడి రమాకాంత్, బొమ్మిడి శ్రీకాంత్, రాజేష్ (కన్ని), సంకు బాపన అనుదీప్, ముత్యాల రాజేష్, కరాటే శ్రీనివాస్ యాదవ్, బట్టు మంజల, వీరన్న, డాబా శంకర్, దుర్గాప్రసాద్, వాసుమల్ల గౌతం తదితరులు, కార్పొరేటర్ల కుటుంబ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న జాడి వినోద్‌ను పరామర్శించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు



**మంథని, ఫిబ్రవరి 23 (వార్త సంధ్య) :**హన్మకొండ లోని చక్రవర్తి హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మహా ముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన క్రీ.శే.జాడి కీర్తిబాయి కుమారుడు జాడి వినోద్ ని సోమవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా జాడి వినోద్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

# భీమా శ్రీవల్లి అనే నేను ..

**60వ డివిజన్ కార్పొరేటర్ గా భీమా శ్రీవల్లి ప్రమాణ స్వీకారం..**



**కొత్తగూడెం కార్పొరేషన్, ఫిబ్రవరి 23 (వార్త సంధ్య) :** కార్పొరేషన్ పరిధిలోని కూలీలైన్ 60వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన కార్పొరేటర్ భీమా శ్రీవల్లి సోమవారం మధ్యానం 3 గంటలకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో ప్రమాణ స్వీకారం చేశారు. తదనంతరం ఆమె మాట్లాడుతూ నన్ను నమ్మి ఓట్లు వేసిన 60వ డివిజన్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. డివిజన్ అభివృద్ధి కి తనవంతు కృషి చేసి డివిజన్ లో ఉన్న ముఖ్య సమస్య అయిన మంచినీటి సరఫరా విషయంలో ఎంపీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తో మాట్లాడి త్వరలో బోర్లను మంజూరు చేసి మంచినీటి సమస్యకు ముగింపు పలుకుతామని తెలిపారు.మాణ స్వీకారం చేశారు. అనంతరం బీఆర్ఎస్ కార్పొరేటర్లను ఆ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 8 మంది కార్పొరేటర్లకు శాలువాలు కప్పి, పూల బొకేలు అందజేసి అభినందించారు. అలాగే ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మేయర్ మూడ్ గణేష్‌లను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, సయ్యద్ ఇస్మాయిల్, బీమా శ్రీధర్, మల్లెల రవిచంద్ర, కాంపెల్లి కనకేష్, కొట్టి వెంకటేశ్వర్లు, బొమ్మిడి రమాకాంత్, బొమ్మిడి శ్రీకాంత్, రాజేష్ (కన్ని), సంకు బాపన అనుదీప్, ముత్యాల రాజేష్, కరాటే శ్రీనివాస్ యాదవ్, బట్టు మంజల, వీరన్న, డాబా శంకర్, దుర్గాప్రసాద్, వాసుమల్ల గౌతం తదితరులు, కార్పొరేటర్ల కుటుంబ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీపీసీసీ లీగల్ విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా మారపాక రమేష్ కుమార్ నియామకం



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23 (వార్త సంధ్య):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) లీగల్, హ్యూమన్ రైట్స్ & ఆర్‌టీఐ విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది మారపాక రమేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ పాశం అనిల్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మారపాక రమేష్ కుమార్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ ఆకుల సత్యనారాయణ మూర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సెల్ చైర్మన్ మెల్లికి వెంకటేశ్వరరావు, రాకేష్ కుమార్ పాల్వన, పుడిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామ, విద్య అభివృద్ధికి చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**హిందూస్తాన్ కోకో కోలా కంపెనీ ప్రతినిధులతో సిఎస్ఆర్ నిధుల క్రింద చేపట్టె పనులపై ఎంఓయూ కుదుర్చుకున్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23( వార్త సంధ్య) :** సిఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామీణ అభివృద్ధి, విద్యాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హిందుస్థాన్ కోకో కోలా కంపెనీ ప్రతినిధులతో సిఎస్ఆర్ నిధుల క్రింద చేపట్టాల్సిన పనులపై ఎం. ఓ.యూ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,హిందుస్థాన్ కోకో కోలా కంపెనీ వారు జిల్లా లో వివిధ ప్రాంతాలలో సిఎస్ఆర్ నిధుల కింద చేపట్టాల్సిన పనుల గురించి ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా బలమైన పరిపాలనతో పాటు సమాజ కేంద్రిత చర్యల ద్వారా ముందుకు సాగుతోంది. పెద్దపల్లి జిల్లాలో మా ప్రధాన ప్రాధాన్యత గ్రామీణ మౌలిక వసతులను దృఢపరచడం, ప్రజా సంస్థలను బలోపేతం చేయడం మరియు స్థానిక వ్యాపారవేత్తలకు అవకాశాలు కల్పించడం. మహిళా సాధికారత, ఉమెన్& యూత్ స్కిల్ డెవలప్మెంట్ ఈ భాగస్వామ్యం ద్వారా విశ్వసనీయ కార్పొరేట్ భాగస్వామ్యాన్ని వినియోగించి, నీటి భద్రత, విద్య మరియు మహిళల ఆధ్వర్యంలోని అభివృద్ధి కార్యక్రమాల వంటి జిల్లా ప్రాధాన్య అంశాలను ముందుకు తీసుకెళ్లడానికి మాకు సహకారం లభిస్తోంది. ప్రాజెక్ట్ షైన్ కింద హెచ్‌సీసీబీ (ఏచ్ సీసీబీ ) యొక్క సమగ్ర విద్యాభివృద్ధి గ్రామీణ అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత కల్పించమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముకుంద్ త్రివేది క్లస్టర్,సిఎస్ఆర్ హెడ్ శ్వేత పునీత,ప్రజా వ్యవహారాల మేనేజర్ తెలంగాణ కె. కృష్ణ,డీఎంఓ పెద్దపల్లి ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

# నిలోఫర్,ఎం.ఎన్.జె ఆసుపత్రుల వద్ద అన్నదానం



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 23:** 'రెడీ టు సర్వ్' ఫౌండేషన్ - అమ్మ హెల్పింగ్ హ్యాండ్ సంస్థల నిర్వహణ ఆకలితో ఉన్న పేదలకు, ఆసుపత్రుల్లో రోగుల సహాయకులకు అండగా నిలిచేందుకు 'రెడీ టు సర్వ్' ఫౌండేషన్ మరోసారి తన ఉదారతను చాటుకుంది. హైదరాబాద్‌లోని నిలోఫర్,ఎం. ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రుల వద్ద అమ్మ హెల్పింగ్ హ్యాండ్ సంస్థతో కలిసి ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 'రెడీ టు సర్వ్' ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఆసుపత్రులకు వచ్చిన సుమారు 300 మందికి పైగా పేదలకు, రోగుల సహాయకులకు పోషక విలువలతో కూడిన భోజనాన్ని అందించారు. దూరప్రాంతాల నుండి చికిత్స కోసం వచ్చి, ఆకలితో అల్లాడుతున్న వారికి ఈ కార్యక్రమం ఎంతో ఊరటనిచ్చింది. ఈ సేవా కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులతో పాటు పలువురు వాలంటీర్లు పాల్గొన్నారు. ఫౌండేషన్ కోఆర్డినేటర్ ప్రకాష్ యాదవ్, బిటి నాయుడు, సినీ నటుడు విజయ్ భాస్కర్, పురుషోత్తం, ప్రశాంత్, బాలకృష్ణ, సైదులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'రెడీ టు సర్వ్' ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ.. "మేము ప్రతి వారం క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ఆకలి లేని సమాజమే మా లక్ష్యం. ఈ సత్కార్యంలో భాగస్వాములు కావాలనుకునే దాతలు, వాలంటీర్లు ముందుకు రావాలి" అని కోరారు.

# అరాచక పరిస్థితులను ఖండించిన హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 23:** ఒకవైపు బీజేపీ ఎమ్మెల్యేలపై దాడులు జరుగుతుండగా, మరోవైపు హిందువులపై దారుణమైన అకృత్యాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ రాష్ట్రంలో నెలకొన్న ఈ అరాచక పరిస్థితులను హయత్ నగర్ బీజేపీ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు ని సహా బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొంటూ హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ శ్రేణులతో కలిసి హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతు నొక్కివేయడం సరైంది కాదని, ప్రజల సమస్యలపై ప్రశ్నించిన నాయకులను అక్రమ కేసులతో ఇరికించడం తగదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అక్రమ అరెస్టులను విరమించి, చట్టపరమైన విధానాలను పాటించాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ ఎల్లప్పుడూ పోరాటం కొనసాగిస్తుందని, ఎలాంటి ఒత్తిడులకు లొంగబోమని ఈ నిరసన కార్యక్రమంలో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్,డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొత్త రవీందర్ గౌడ్, జిల్లా ఎస్.సి మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్,డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు జనార్దన్,శక్తి సింగ్, లక్ష్మణ్, సుజాత, సైదామా,పారంద క్రిష్ణ, అరుణ్, ఎర్ర ప్రేమ్, బీజేవైఎం అధ్యక్షులు అఖిలేష్, భరత్ నాయక్,అభిలాష్, మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మ దర్శనానికి తరలివచ్చిన భక్తజనం

**మేడారంలో మళ్లీ జాతర శోభ**

**మేడారం జాతర ముగిసి దాదాపు 20 రోజుల అయినప్పటికీ తరలివస్తున్న భక్తులు**

**జంపన్న వాగులో పుణ్యస్నానాలు చేసి గద్దెల వద్ద మొక్కుల చెల్లింపులు**

**గద్దెల పరిసరాల్లో వాహనాలతో నిండిపోయిన రహదారులు**

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర గత నెల 28వ తేదీ నుంచి 31 వరకు ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. మహా జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. అయితే ఈ జాతర ముగిసి దాదాపు 20 రోజులకు పైగా అవుతున్నా, భక్తుల రాక మాత్రం ఇప్పటికీ తగ్గడం లేదు. ఆదివారం రెండు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు.జంపన్న వాగులో పుణ్యస్నానాలు చేసి, నాగులమ్మ, జంపన్న గద్దెల వద్ద ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. చిన్నారులు, పెద్దలు తలనీలాలు అర్పించారు. వన దేవతల గద్దెల ప్రాంగణానికి వచ్చి ఒడి బియ్యం, ఎత్తుబెల్లం, పూలు, నూతన వస్త్రాలు, పండ్లు, పసుపు, కుంకుమ సమర్పించి సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులకు పూజలు చేశారు.

**గద్దెల ప్రాంగణంలో నిండిపోయిన భక్తులు :** మేడారం జాతర తర్వాత ఈ ఆదివారం భక్తుల రద్దీతో మళ్లీ ఆ వాతావరణం కనిపించింది. గద్దెల పరిసరాలు, ఆర్టీసీ బస్టాండ్, జంపన్న వాగు, హరిత జంక్షన్ అన్ని పరిసరాల్లో రహదారులన్నీ వాహనాలతో నిండిపోయాయి. ఆదివారం ఉదయం 7 గంటలకే గద్దెల ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. ఈ మేరకు ఎస్సై కమలాకర్ బందోబస్తు చర్యలు చేపట్టారు. అంతేకాకుండా గద్దెల వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి భక్తులను క్రమ పద్ధతిలో దేవతల దర్శనానికి పంపించారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాలను ప్రత్యామ్నాయ రహదారుల వైపు దారి మళ్లించారు. మేడారం జాతర కార్యనిర్వహణాధికారి వీరస్వామి, వివిధ శాఖల అధికారులు కుటుంబాల సమేతంగా దేవతలను దర్శించుకున్నారు.

**డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో వ్యాపారాలు :** ఈ మహా జాతర సందర్భంగా ములుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) అధికారులు, ఇందిరమ్మ మహిళా శక్తి ద్వారా డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో పలు రకాల వ్యాపారాల పేరుతో వారితో దుకాణాలు పెట్టించారు. వీటిపై భక్తుల నుంచి మంచి స్పందన వచ్చింది. చాలా మంది వాటిని కొనుగోలు చేయడంతో రూ.కోట్లలో వ్యాపారం జరిగింది. అక్కడ దుకాణాలు పెట్టడం ద్వారా తాము రూ.వేలల్లో లాభాలను ఆర్జించామని పలువురు మహిళలు పేర్కొన్నారు. తాడ్వాయి మండలానికి చెందిన కడారి సంధ్య అనే మహిళ మాట్లాడుతూ జంపన్న వాగు సమీపంలో సమక్క సారక్క మండల సమాఖ్య సరస్వతీ సంఘం ఆధ్వర్యంలో కూల్ డ్రింక్స్, బొంగు చికెన్



దుకాణాన్ని ఏర్పాటు చేశామని, అలాగే దీని కోసం దాదాపు రూ.2 లక్షలు ఖర్చు కాగా, రూ.60 వేల లాభం వచ్చిందని తెలిపారు.

**ముగిసిన హుండీల లెక్కింపు :** మేడారం మహా జాతర ముగిసిన నేపథ్యంలో ఇటీవల హుండీల లెక్కింపు చేపట్టి ముగించారు. ఫిబ్రవరి 5వ తేదీన హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో హుండీల లెక్కింపు ప్రారంభించారు. మొత్తం 7 రోజుల పాటు 828 హుండీలను లెక్కించగా ఫిబ్రవరి 11వ తేదీన లెక్కింపు పూర్తైంది. మొత్తం రూ.13,25, 83,269 ఆదాయం వచ్చిందని అధికారులు వెల్లడించారు. ఈ హుండీల లెక్కింపులో ఎండోమెంట్ శాఖ అధికారుల పర్యవేక్షణలో 400 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఈ హుండీల్లో నగదుతో పాటు విదేశీ కరెన్సీ, రద్దు చేసిన నోట్లు, వెండి, బంగారు ఆభరణాలు ఉన్నాయి.

**అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న భక్తులు :** ఈ మేడారం మహా జాతర ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో జనవరి 28 నుంచి 31 వరకు అంగరంగ వైభవంగా జరిగింది. జనవరి నెలలో ఆ నాలుగు రోజుల పాటు అక్కడి పరిసరాల్లో ఎంతో సందడి నెలకొంది. ఈ జాతర రెండు సంవత్సరాలకు ఒక్కసారిగా రావడంతో నెల రోజుల ముందు నుంచే భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. జాతర ముగిసి దాదాపు 20 రోజులుకు పైగా అవుతున్నా, ఇప్పటికీ భక్తులు సమ్మక్క- సారలమ్మ అమ్మవార్లను దర్శించుకునేందుకు వస్తూనే ఉండటం విశేషం.

# 'హలీమ్' చెఫ్‌లకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కంటే ఎక్కువ జీతం

**నెల సాలరీ తెలిస్తే మైండ్ బ్లాక్!**

**రంజాన్ మాసమంతా హలీం తయారీలో ఉస్తాద్‌లు నిమగ్నం**

**మిగతా 11 నెలలు శుభకార్యాలు, పెళ్లిళ్లు, ఇతర కార్యాల్లో**

**రూ.లక్షల ప్యాకేజీలు ఇచ్చేందుకు వెనుకాడని హోటళ్ల నిర్వాహకులు**




రంజాన్ మాసంలో నగరంలో ఎక్కడ చూసినా హలీం బట్టీలు దర్శనమిస్తుంటాయి. దీనిని వండివార్చే ఉస్తాద్ (మాస్టర్ చెఫ్)లు, బావర్చీ (వంటలు చేసేవారు)లకు ప్రస్తుతం ఫుల్ డిమాండ్ ఉంది. నగరంలోని హలీం తయారు చేసే అన్ని ప్రముఖ హోటళ్ల నిర్వాహకులు మాస్టర్ చెఫ్‌లను పెట్టుకున్నాయి. వారికి రూ.లక్షల్లో చెల్లించేందుకూ వెనకాడటం లేదు. అయితే ఈ నెల తర్వాత వీళ్లు ఏం చేస్తుంటారనే విషయం చాలా మందికి తెలియదు. వాస్తవానికి వాళ్లకు ఏడాదంతా ఉపాధి ఉంటుంది. నగరంలోని ముస్లింల వివాహాలు, రిసెప్షన్‌లు, ఇతర శుభకార్యాలు, దావత్‌లలో హలీం, బిర్యానీలకే ప్రాధాన్యం ఇస్తారు. అందువల్ల వీరికి ఎల్లప్పుడు ఫుల్ డిమాండ్ ఉంటుందని చెబుతున్నారు.

**నిజాంల కాలం నుంచి నేటి వరకు :** హలీం తయారు చేసే చెఫ్‌లందరూ మొదట ఉస్తాద్‌ల దగ్గర మెళకువలను నేర్చుకున్న వారే. వంటలు నేర్పేందుకు స్పెషల్‌గా శిక్షణ తరగతులు అంటూ ఏమీ ఉండవు. ఉస్తాద్‌ల వద్ద కొంతకాలం పని చేస్తే వారే వంటవాళ్లు (బావర్చీ)గా మారుతారు. తర్వాత వారే స్వంతంగా ఆర్డర్లు చేస్తూ పేరు సంపాదిస్తారు. అనుభవం పెరుగుతున్న కొద్దీ వారు ఉస్తాద్‌లుగా ఎదుగుతారు. మొదట పర్షియన్, యెమెన్‌ల నుంచి నిజాంల వద్ద పనిచేసే వంటవాళ్లు సరికొత్త రుచులకు శ్రీకారం చుట్టారు.హలీంతో పాటు బిర్యానీ వంటకాలను వారు ఆరో నిజాం మహబూబ్ అలీఖాన్‌కు రుచి చూపించారు. అనంతర కాలంలో అవి షాహీ వంటకాల జాబితాలో చేరాయి. తరువాత ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ హయాంలో రాజరిక వంటకాలుగా ప్రసిద్ధమయ్యాయి. తరువాత హైదరాబాదీలు వీటిని తమ మెనూలో చేర్చుకున్నారు. దీంతో దక్కనీ బావర్చీలు హలీం, బిర్యానీ తయారీలోనే మంచి ప్రావీణ్యం సంపాదించారు. నిజాంల తరం నుంచి కొనసాగిన ఉస్తాద్‌లు, నవ తరానికి తర్ఫీదు ఇస్తూ వచ్చారు. ఈ విధంగా వేల మంది బావర్చీలుగా ప్రావీణ్యం సాధించారు. సీనియర్లుగా మారిన ఉస్తాద్‌లు కొంతమంది క్యాటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. హైదరాబాద్ నగరంలో 10 వేలకు పైగా బావర్చీలు ఉన్నారని అంచనా వేస్తున్నారు.

**ఈ నెలలో రూ.2.50 లక్షల వరకు ప్యాకేజీ :** రంజాన్ సీజన్‌లో హలీం తయారు చేసే నగరంలోని అన్ని ప్రముఖ హోటళ్ల నిర్వాహకులు ఉస్తాద్ (మాస్టర్ చెఫ్)లను సమకూర్చుకుంటున్నారు. ఇందుకోసం వారు తయారీ పరిమాణం, పని ఆధారంగా అత్యధికంగా నెలకు సుమారు రూ.2.50 లక్షల వరకు ప్యాకేజీ అందిస్తున్నారంటే చెఫ్‌లకు ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. నిర్వాహకులు ఒక్కో బావర్చీకి రోజుకు రూ.3 వేల నుంచి రూ.8 వేల వరకు చెల్లిస్తున్నారు. రంజాన్ తర్వాత వారు తమ హోటళ్లలో బిర్యానీ, ఇతరత్రా వంటకాల బాధ్యతలు చేపడతారని పిస్తా హౌస్ యజమాని మహ్మద్ అబ్దుల్ మజీద్ వివరించారు. హలీం తయారీకి 10–12 గంటల సమయం పడుతుందని అన్నారు.

**ఏటా రూ.1000 కోట్లకు పైగా వ్యాపారం :** రంజాన్ పండుగకు కొన్ని వారాల ముందే నగరంలో హలీం ఘుమఘుమలు మొదలయ్యాయి. రుచి, మార్కెటింగ్ అవకాశాలు కూడా పుష్కలంగా ఉండటంతో ఆయా హోటళ్ల నిర్వాహకులు ఏర్పాటు చేశారు. గత సంవత్సరం రూ.800 కోట్లకు పైగా టర్నోవర్ ఉంటే, ఈ సీజన్‌లో రూ.1000 కోట్లకు పైగా వ్యాపారం జరిగే అవకాశాలున్నాయని హోటళ్ల సంఘం తెలిపింది. గత రంజాన్ సీజన్‌లో 50 లక్షల ప్లేట్ల హలీం విక్రయాలు జరిగాయని సమాచారం. ఈ సీజన్‌లో 60 లక్షల వరకు అమ్ముడయ్యే అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యమైన కేంద్రాల్లో రోజూ 25,000 కిలోల హలీం తయారు చేస్తుండగా, చిన్న కేంద్రాల్లో 200 కిలోల అమ్మకాలు సాగుతుంటాయని హోటళ్ల సంఘం చెబుతోంది.

# 'ఏఐ4 ఏపీ పోలీస్' - 3 జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు

**8 మాడ్యూల్స్ సాయంతో పక్కాగా ఛార్జ్‌షీట్**

**డేటా, సాక్ష్యాల ఆధారిత పోలీసింగ్ వైపు పరివర్తన**

**వచ్చే 6 నెలల్లో రాష్ట్రమంతా విస్తరించనున్నా ప్రాజెక్టు**

పోలీసింగ్‌లో ఏఐ (కృత్రిమ మేధ) వినియోగాన్ని మరింత పెంచేందుకు ఏపీ పోలీస్ శాఖ 'ఏఐ 4 ఏపీ పోలీస్' ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది. సంప్రదాయ విధుల నుంచి డేటా, సాక్ష్యాల ఆధారిత, ఏఐ సహాయ పోలీసింగ్ వైపు మళ్లేందుకు వీలుగా ఈ ప్రాజెక్టులో 8 ఏఐ మాడ్యుల్స్‌ను సిద్ధం చేసింది. ఇప్పటికే అన్నమయ్య, చిత్తూరు, గుంటూరు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. వచ్చే 6 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించనున్నారు. డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా చొరవతో సాంకేతిక సేవల విభాగం ఐజీ సీహెచ్ శ్రీకాంత్ పర్యవేక్షణలో 'ఏఐ 4 ఏపీ పోలీస్' ప్రాజెక్టు సిద్ధమైంది.


**పిటిషన్ ఏఐ:** ఈ మాడ్యూల్ బాధితుల ఫిర్యాదుల్లోని సారాంశాన్ని సంగ్రహించి ఉన్నతాధికారులకు అందిస్తుంది. క్షేత్రస్థాయి సిబ్బంది సరిగ్గా విచారించారా? విచారణ నివేదిక సమగ్రంగా ఉందా? లోపాలు ఏమైనా ఉన్నాయా? అవేంటి? అవసరమైన పత్రాలు అన్నీ పొందుపరిచారా? వంటి అంశాలు వేగంగా సమీక్షించేందుకు, నాణ్యత మదించడానికి, లోపాలను సరిదిద్దేలా క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వడానికి ఉపయోగపడుతుంది. మాన్యువల్‌గా ఒక్కో విచారణ నివేదిక సమీక్షకు 30 నుంచి 45 నిమిషాలు పడుతుండగా, ఆ మాడ్యూల్ ద్వారా 5 నుంచి 10 నిమిషాలు చాలు.

**డిజిటల్ ఎవిడెన్స్ ఏఐ:** ఫోన్ కాల్ డీటెయిల్ రికార్డులు, ఐపీడీఆర్‌లు, టవర్ డేటా కోసం దర్యాప్తు అధికారులు వివిధ టెలికాం ఆపరేటర్లకు, ఆర్థిక లావాదేవీలు, బ్యాంకు అకౌంట్ల సమాచారం కోసం బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, వివిధ ఈ కామర్స్ సంస్థలకు చట్ట ప్రకారం నోటీసులు ఇస్తుంటారు.కేసు వివరాలు, కావాల్సిన సమాచారం పొందుపరిస్తే చాలు, ఏ విభాగానికి ఎలా నోటీసులు ఇవ్వాలో ఈ మాడ్యుల్ ఓ ఫార్మాట్‌ను సిద్ధం చేసి దర్యాప్తు అధికారికి ఇస్తుంది. వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి, కేసుతో అనుసంధానిస్తుంది. నోటీసుల జారీ, స్వీకరణకు ఓ నోడల్ అధికారిగా ఉపయోగపడుతుంది.

**కాగ్నిటివ్‌నెట్ ఏఐ:** కాల్ డీటెయిల్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలు, ఐపీడీఆర్‌లు, ఫుడ్ డెలివరీ రికార్డులు, పేమెంట్ గేట్‌వేలు, టవర్ డంప్, సహా ఇతరత్రా వనరుల నుంచి సేకరించిన సాంకేతిక ఆధారాలు అన్నింటినీ విశ్లేషించి వాటిల్లో నుంచి దర్యాప్తు అధికారికి కావాల్సిన సమాచారాన్ని వెలికి తీస్తుంది.ఉదాహరణకు ఓ అనుమానితుడికి సంబంధించి వివిధ రూపాల్లో వచ్చిన సమాచారాన్ని విశ్లేషించి 'ఫిబ్రవరి 2న మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల మధ్య అనుమానితుడు 3 వ్యక్తులతో మాట్లాడాడు. లొకేషన్ డేటా విశ్లేషణలో అతను విజయవాడ నుంచి గుంటూరు వైపు వెళ్తున్నట్లుగా ఉంది అని సులువుగా అర్థం అయ్యే రీతిలో సమాచారం ఇస్తుంది. అనుమానితుల ప్రవర్తనను విశ్లేషిస్తుంది. కేసుల దర్యాప్తు, నేరాల ఛేదనకు ఇది కీలకం.

**ఇన్వెస్టిగేషన్ కో–పైలట్:** ఫిర్యాదు స్వీకరణ, కేసు నమోదు, దర్యాప్తు, ఆధారాల సేకరణ, కేసు డైరీ, ఛార్జ్ షీట్ తయారీ వరకు కూడా ప్రతి దశలోనూ దర్యాప్తు అధికారికి ఈ టూల్ సహాయపడుతుంది. ఫిర్యాదులోని తీవ్రత, నేర అంశాలను గుర్తించి, ఆ కేసుకు వర్తించే చట్టాలు, సెక్షన్ల సమాచారాన్ని ఇస్తుంది.ఆయా కేసుల దర్యాప్తునకు నిర్దేశించిన ప్రామాణిక పద్ధతుల ప్రకారం కేసు డైరీ, ఛార్జ్‌షీట్ ఉందా? ఆ మేరకు ఆధారాలు సేకరించారా? అని పరిశీలిస్తుంది. తద్వారా విచారణలో లోటుపాట్లను సరిదిద్దుకొని సమగ్ర నివేదికను కోర్టులో సమర్పించవచ్చు. దోషులు తప్పించుకునే వీలు లేకుండా పక్కా సాక్ష్యాధారాలతో కేసును నిలబెట్టి, శిక్ష పడేలా చేస్తుంది. సాంకేతిక కారణాలతో కేసు వీగిపోయే అవకాశాలను తగ్గిస్తుంది.

**డాక్స్2డేటా:** పోలీస్ ఉద్యోగుల సర్వీసు రికార్డులు, బదిలీ ఆర్డర్లు, శిక్షణ సర్టిఫికెట్లు, ఏసీఆర్‌లు, మెడికల్ రికార్డులు తదితర పర్సనల్ డాక్యుమెంట్లు అన్నీ ప్రస్తుతం కాగితాల్లో ఉన్నాయి. అవసరమైనప్పుడు వాటిని వెతుక్కోవడం పెద్ద పని. ఈ ఏఐ టూల్‌తో వాటన్నింటినీ డిజిటలైజ్ చేస్తారు. ఏ ఉద్యోగి సమాచారమైనా ఉన్నతాధికారులు క్షణాల్లో తెలుసుకోవచ్చు.సోష్ఇంట్ ఏఐ: వివిధ వాట్సప్ గ్రూపుల్లో పోటెత్తే మెసేజ్‌ల్లో పోలీసులకు అవసరమైనవి గుర్తించి, వాటిని అంశాల వారీగా వర్గీకరించి సంబంధిత




జిల్లా, సబ్ డివిజన్, పోలీస్ స్టేషన్లకు పంపించేందుకు ఈ మాడ్యూల్ ఉపయోగపడుతుంది. ఆందోళనలు, ఆర్థిక మోసాలు, నేరాలు, శాంతి భద్రతల సమస్యలకు దారి తీసే మెసేజ్‌లను వడ పోసి, ఆయా విభాగాలను పర్యవేక్షించే అధికారులకు పంపించి వారిని అప్రమత్తం చేస్తుంది. తద్వారా పోలీసులు నేర నియంత్రణ, శాంతి భద్రతల రక్షణకు సత్వరమే స్పందించవచ్చు.

**న్యూస్ 360 ఏఐ:** న్యూస్ పేపర్స్, న్యూస్ వెబ్‌సైట్లు, డిజిటల్ మీడియా వేదికలో వేర్వేరు భాషల్లో వచ్చిన వార్తలను అనువదించి, విశ్లేషించి, వాటి సారాంశాన్ని సంక్షిప్తంగా సిద్ధం చేసి అందిస్తుంది. ఒక అంశానికి సంబంధించిన వార్తలు అన్నింటినీ ఒకే చోట క్రోడీకరించడం, లింక్ చేయడం ఈ మాడ్యూల్ పని. ఆయా వార్తల్లోని వ్యక్తులు, సంస్థలకు ఏవైనా నేరాల్లో సంబంధముంటే పసిగట్టి అప్రమత్తం చేస్తుంది. ఈ సమాచారాన్ని పోలీసులు ఆటోమేటెడ్ న్యూస్ ఇంటెలిజెన్స్‌గా వాడుకుంటారు.

**ఏఐ ఫౌండేషన్:** ఏఐ ఎకోసిస్టమ్‌కు ఇది వెన్నుముకలా పని చేస్తుంది. ప్రాంప్ట్ మేనేజ్‌మెంట్, అబ్జర్వబిలిటీ, యాక్సెస్ కంట్రోల్, సెంట్రలైజ్డ్ అథెంటికేషన్ సహా రీయూజబుల్ ఏఐ బిల్డింగ్ బ్లాక్స్ అందిస్తుంది. డేటా సెక్యూరిటీకి హామీ ఇస్తుంది. కొత్త ఏఐ యూజ్ కేసుల తయారీకి దోహదపడుతుంది.

**దర్యాప్తు నాణ్యత పెరుగుతుంది:** 'ఏఐ 4 ఏపీ పోలీస్' ప్రాజెక్టు అమలుతో కేసుల దర్యాప్తునకు పట్టే సమయం తగ్గుతుందని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. దర్యాప్తులో నాణ్యత మెరుగై, శిక్షల శాతం పెరుగుతుందన్నారు. పోలీసుల సాధారణ విధులు, రోజువారీ పనులకు సమయం తగ్గుతుందని చెప్పారు. తద్వారా వారు అత్యంత ముఖ్యమైన అంశాలపై, మెరుగైన పౌర సేవలపై దృష్టి పెట్టేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని వెల్లడించారు.

**హ్యాక్‌థాన్ నుంచి అమలు స్థాయికి తెచ్చాం:** గత ఏడాది జూన్‌లో నిర్వహించిన 'ఏఐ 4 ఆంధ్ర పోలీస్ హ్యాక్‌థాన్'లో ఎంపిక అయిన యూజ్ కేసులను మన అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయించి, అమలు చేయిస్తున్నామని సాంకేతిక సేవల విభాగం ఐజీ సీహెచ్ శ్రీకాంత్ తెలిపారు. '4 సైట్స్ ఏఐ' సంస్థ సీఈవో సూర్య కోటను నాలెడ్జ్ పార్టనర్‌గా నియమించకున్నామని అన్నారు. దేశంలోనే తొలిసారిగా పోలీస్ సంబంధిత లార్జ్ లాంగ్వేజ్ మోడల్ (ఎల్ఎల్ఎం)ను అభివృద్ధి చేసి, అమలు చేస్తున్న ఘనత ఏపీ పోలీస్ శాఖదే. భవిష్యత్తులో పోలీసింగ్ పరంగా ఇది పెను విప్లవానికి దారి తీస్తుందని పేర్కొన్నారు.

# పెళ్లి పీటల వరకు వెళ్లేదాకా నమ్మకండి: యువతులకు సజ్జనార్ హెచ్చరిక

**నిశ్చితార్థం తర్వాత కూడా యువతులు అప్రమత్తంగా ఉండాలన్న సజ్జనార్**

**పెళ్లి ఖాయమైందని శారీరకంగా లోబరుచుకుంటారని హెచ్చరిక**

**పెళ్లి సమయం దగ్గర పడ్డాక తమ అసలు రంగు బయటపెడతారన్న సజ్జనార్**

**అదనపు కట్నం కోసం డిమాండ్ చేస్తారని హెచ్చరిక**




పెళ్లి పేరుతో జరుగుతున్న కొత్త తరహా మోసాలు ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతున్నాయి. కేవలం ప్రేమ వ్యవహారాల్లోనే కాకుండా, పెద్దలు కుదిర్చిన సంబంధాల్లో కూడా యువతులు మోసపోతుండటంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక హెచ్చరికలు జారీ చేశారు. నిశ్చితార్థం అయిన తర్వాత కూడా యువతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం మోసగాళ్లు తమ పంథాను మార్చుకున్నారని, ముందుగా సంప్రదాయబద్ధంగా పెళ్లి చూపులు, నిశ్చితార్థం జరిపించుకుని... ఆ తర్వాత పెళ్లి ఖాయమైంది కదా అనే చనువును ఆసరాగా చేసుకుని యువతులతో సన్నిహితంగా మెలగడం, మాయమాటలతో వారిని ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేస్తూ శారీరకంగా లోబరుచుకోవడం వంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని సజ్జనార్ తెలిపారు. తీరా పెళ్లి సమయం దగ్గర పడ్డాక, తమ అసలు రంగును బయటపెడుతూ... అదనపు కట్నం కావాలని, లేదంటే పెళ్లి రద్దు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తన ట్వీట్‌లో పేర్కొన్నారు.అయితే, సమాజంలో పరువు పోతుందనే భయంతో చాలా మంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెనకాడుతున్నారు. బాధితుల మౌనాన్ని ఆసరాగా చేసుకుని ఈ కేటుగాళ్లు మరింతగా రెచ్చిపోతున్నారని షీ టీమ్స్ స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. నిశ్చితార్థం అయినంత మాత్రాన గుడ్డిగా నమ్మకుండా, అబ్బాయి ప్రవర్తన, అతని స్నేహితులు, అతని అలవాట్లపై ముందే ఆరా తీయాలని సూచించారు. ముఖ్యంగా పెళ్లికి ముందే శారీరక సంబంధం కోసం ఒత్తిడి చేస్తే, అది కచ్చితంగా ప్రమాద సంకేతమని గ్రహించాలని హెచ్చరించారు.ఇలాంటి మోసగాళ్ల చేతిలో చిక్కుకున్న వారు భయపడకుండా ముందుకు రావాలని, బాధితుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసానిచ్చారు. ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే హైదరాబాద్ షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 9490616555 కు గానీ, లేదా అత్యవసరంగా డయల్ 100కు గానీ సమాచారం అందించాలని సూచించారు.

# బాల్క సుమన్ నివాసంలో పోలీసుల సోదాలు..!

**మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నివాసంలో పోలీసుల సోదాల కలకలం**

**ఇంట్లోకి వెళ్లి అన్ని గదులు తనిఖీ చేశారని ఆరోపణలు**

**సోదాలు జరపలేదని, నిందితుల కోసమే వెళ్లామని పోలీసుల వివరణ**



బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నివాసంలో పోలీసులు సోదాలు నిర్వహించారన్న వార్త మంచిర్యాల జిల్లాలో హాట్ టాపిక్ అయింది. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలోని ఆయన ఇంట్లో ఆదివారం పోలీసులు సోదాలు నిర్వహించారంటూ ప్రచారం జరిగింది. అయితే తాము ఎలాంటి సోదాలూ నిర్వహించలేదని పోలీసులు స్పష్టం చేయడంతో భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికల సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌పై జరిగిన దాడి ఘటనలో బాల్క సుమన్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసి 14 రోజుల రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఇదే కేసులో నిందితుల కోసం ఆయన నివాసానికి పోలీసులు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. బాల్క సుమన్ ఇంటి ముందు ఆదివారం మాజీ కౌన్సిలర్ రేవెల్లి ఓదెలు, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్ మాట్లాడుకుంటుండగా.. రామకృష్ణాపూర్ (ఆర్కేపీ) ఎస్సై శ్రీధర్ మరో ముగ్గురు పోలీసులతో అక్కడికి చేరుకుని వాళ్లతో ఇంటి తాళాలు తీయించి లోపల అన్ని గదుల్లోనూ సోదాలు చేశారని సమాచారం. అనంతరం వారిద్దరి మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకుని, కాసేపటి తర్వాత తిరిగి ఇచ్చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ వార్తలను ఎస్ఐ శ్రీధర్ ఖండించారు. బాల్క సుమన్ ఇంట్లో ఎలాంటి సోదాలు జరపలేదని తెలిపారు. మంత్రి కాన్వాయ్‌పై దాడి కేసులో నిందితులుగా ఉన్న కొందరు అక్కడ ఉన్నారన్న సమాచారంతోనే తాము అక్కడికి వెళ్లామని, తనిఖీలు చేయలేదని ఆయన వివరణ ఇచ్చారు.

# నల్లమల అటవీప్రాంతంలో కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి!

**కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ అధికారుల బృందం క్షేత్రస్థాయి పర్యటన**

**నల్లమల అటవీ ప్రాంతంలో రూ.1086 కోట్లతో వంతెన నిర్మాణం**

**కృష్ణానదిపై సోమశిల, మల్లేశ్వరం ప్రాంతాలను కలపనున్న ఈ వంతెన**



నల్లమల అటవీ ప్రాంతంలో కృష్ణానదిపై నిర్మించతలపెట్టిన సోమశిల-సిద్ధేశ్వరం ఐకాన్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో కీలక ముందడుగు పడింది. ఈ వంతెన నిర్మాణానికి అవసరమైన అటవీ అనుమతుల మంజూరు ప్రక్రియలో భాగంగా కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ అధికారుల బృందం నిన్న క్షేత్రస్థాయిలో పర్యటించింది. వంతెన నిర్మించనున్న ప్రదేశాన్ని పరిశీలించి, పర్యావరణపరమైన అంశాలను అంచనా వేసింది. జాతీయ రహదారి 167కేలో భాగంగా సోమశిల, మల్లేశ్వరం ప్రాంతాలను కలుపుతూ ఈ వంతెనను నిర్మించనున్నారు. దీని నిర్మాణానికి సుమారు రూ.1086 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఈ ప్రాజెక్టు నల్లమల అభయారణ్యం పరిధిలో ఉన్నందున, ఫారెస్ట్ కన్జర్వేషన్ యాక్ట్ ప్రకారం కేంద్రం నుంచి పర్యావరణ, అటవీ అనుమతులు తప్పనిసరి. ఈ నేపథ్యంలోనే అధికారుల బృందం పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ హైబ్రిడ్ కేబుల్–స్టేడ్, సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యం గణనీయంగా మెరుగుపడుతుంది. అధికారుల బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం అటవీ అనుమతులపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ క్లియరెన్సులు లభించిన వెంటనే ప్రాజెక్టు పనులు వేగవంతం చేసేందుకు మార్గం సుగమం అవుతుంది.

# ప్రభుత్వ సొమ్ములు ప్రైవేటు బ్యాంకుల్లో ఎందుకు?

భారత బ్యాంకింగ్ రంగంలో మరోసారి భారీ మోసం కలకలం రేపింది. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ చండీగఢ్ బ్రాంచ్‌లో హర్యానా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాల్లో రూ.590 కోట్ల మోసం జరిగినట్లు బ్యాంక్ వెల్లడించింది. ఇది కేవలం ఈ ఒక్క బ్యాంకుకే పరిమితమా.. లేక అన్ని ప్రైవేటు బ్యాంకుల్లో ఉన్న ప్రభుత్వ డిపాజిట్లపై భద్రతా ప్రశ్నలు లేవనెత్తుతున్నాయా!! ప్రభుత్వ రంగ బ్యాంకులు ఉండగా ప్రైవేటు బ్యాంకుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వాటి విభాగాలు డిపాజిట్లు ఎందుకు చేస్తున్నాయి? ఎంత మొత్తం ఉంది? ఈ ప్రత్యేక కథనంలో వివరంగా చూద్దాం.

**మోసం బయట పడిందిలా..**

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లోని తమ ఖాతాలు మూసివేయాలని హర్యానా ప్రభుత్వ విభాగం ఒకటి కోరగా, బ్యాంకు రికార్డుల్లోని బ్యాలెన్స్‌లు వాస్తవ ఖాతాలతో సరిపోలలేదు. దీంతో బ్యాంకు అంతర్గత ఆడిట్‌లో రూ.590 కోట్ల మోసం బయటపడింది. బ్యాంకు ఉద్యోగులు, బయటి వ్యక్తులు కలిసి ఈ అవకతవకలకు పాల్పడ్డారని ప్రాథమిక విచారణలో తేలింది. ఫలితంగా బ్యాంకు షేర్లు 20% పడిపోయి, మార్కెట్ విలువలో రూ.14,438 కోట్ల నష్టం జరిగింది.బ్యాంకు సీఈవో వి వైద్యనాథన్ మాట్లాడుతూ, "ఇది ఒక్క బ్రాంచ్‌కు పరిమితమైన విషయం. బ్యాంకు మొత్తం కార్యకలాపాలు సాధారణంగా సాగుతున్నాయి" అని చెప్పారు. నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసి, ఫోరెన్సిక్ ఆడిట్ ప్రారంభించారు. "ఇది సిస్టమిక్ సమస్య కాదు. పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాం" అని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. అయితే, ఈ ఘటన ప్రైవేటు బ్యాంకుల్లో ప్రభుత్వ డిపాజిట్ల భద్రతపై చర్చను రేకెత్తించింది.

**ప్రైవేటు బ్యాంకుల్లో ప్రభుత్వ డిపాజిట్లు ఎంత?**

దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వాటి విభాగాలు ప్రైవేటు బ్యాంకుల్లో డిపాజిట్ చేసిన మొత్తం గురించి ఖచ్చితమైన లెక్కలు బహిరంగంగా అందుబాటులో లేవు. అయితే, ఆర్‌బీఐ, ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదికల ప్రకారం.. మొత్తం బ్యాంకింగ్ సిస్టమ్‌లో డిపాజిట్లు 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.241.5 లక్షల కోట్లు ఉన్నాయి.




ఇందులో ప్రైవేటు బ్యాంకుల వాటా సుమారు 37% (రూ.89 లక్షల కోట్లు) కాగా, ప్రభుత్వ రంగ బ్యాంకుల వాటా 55 శాతం.ప్రభుత్వ డిపాజిట్లు ప్రైవేటు బ్యాంకుల్లో ఎంతో చెప్పాలంటే, ఐడీఎఫ్‌సీ మోసం కేసులోనే హర్యానా ప్రభుత్వ ఖాతాల్లో రూ.590 కోట్లు ఉన్నాయంటే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర విభాగాలు కలిపి ఈ మొత్తం వేల కోట్లలో ఉండవచ్చు. ఇండియాస్టాట్ డేటా ప్రకారం.. ప్రైవేటు బ్యాంకుల మొత్తం డిపాజిట్లు 2024-25లో వివిధ రకాలుగా (కరెంట్, సేవింగ్స్, ఫిక్స్‌డ్) విభజించబడ్డాయి, కానీ ప్రభుత్వ స్పెసిఫిక్ డేటా లేదు. ఆర్‌బీఐ అంచనాల ప్రకారం.. 2025-26లో డిపాజిట్ గ్రోత్ 11-12%. ఇందులో ప్రభుత్వ డిపాజిట్లు కూడా పెరుగుతున్నాయి.

**ప్రభుత్వ రంగ బ్యాంకులు ఉండగా ప్రైవేటులో ఎందుకు?**

ప్రభుత్వ రంగ బ్యాంకులు సార్వభౌమ గ్యారెంటీతో భద్రత కల్పిస్తున్నప్పుడు, ప్రైవేటు బ్యాంకుల్లో డిపాజిట్ చేయడానికి పలు కారణాలు ఉన్నాయి. ముందుగా, ప్రైవేటు బ్యాంకులు మెరుగైన వడ్డీ రేట్లు, టెక్నాలజీ ఆధారిత సేవలు అందిస్తాయి. గత 10 ఏళ్లలో ప్రైవేటు బ్యాంకులు డిపాజిట్ మార్కెట్‌లో పీఎస్‌యూబీల వాటాను తగ్గించాయి. డిపాజిట్లు డిజిటల్ పేమెంట్లు, మ్యూచువల్ ఫండ్ల వైపు మళ్లుతున్నా, ప్రైవేటు బ్యాంకులు మెరుగైన కస్టమర్ రిలేషన్‌షిప్‌లతో డిపాజిట్లు సమీకరిస్తున్నాయి.రెండవది డైవర్సిఫికేషన్: ప్రభుత్వాలు రిస్క్ తగ్గించడానికి డిపాజిట్లను వివిధ బ్యాంకుల్లో విభజిస్తాయి. పీఎస్‌యూబీలు ఫిస్కల్ డెఫిసిట్, ఎన్‌పీఏలతో సవాళ్లు ఎదుర్కొంటున్నాయి.

ప్రైవేటు బ్యాంకులు మెరుగైన ఎఫిషియన్సీ, డిజిటల్ సర్వీసెస్‌తో ఆకర్షిస్తాయి.మూడవది, రెగ్యులేటరీ సపోర్ట్: ఆర్‌బీఐ లిక్విడిటీ మేనేజ్‌మెంట్, సీఆర్ఆర్ తగ్గింపులతో డిపాజిట్ గ్రోత్‌ను ప్రోత్సహిస్తోంది. అయితే, పీఎస్‌యూబీలు ప్రైవేటు బ్యాంకులతో పోటీ పడుతూ, డిపాజిట్ గ్రోత్‌లో ముందున్నాయి. గత 6 నెలల్లో పీఎస్‌యూబీల మార్కెట్ క్యాప్ రూ.5.75 లక్షల కోట్లు పెరిగింది.ఐడీఎఫ్‌సీ మోసం ప్రభుత్వ డిపాజిట్ల భద్రతపై హెచ్చరికలా మారింది. ప్రభుత్వాలు డిపాజిట్లు చేసేటప్పుడు బ్యాంకు ఆంతరిక నియంత్రణలు, ఆడిట్ సిస్టమ్‌లను పరిశీలించాలి. ఆర్‌బీఐ మరిన్ని రెగ్యులేషన్లు తీసుకురావాలి. ప్రభుత్వ సొమ్ములంటే ప్రజల సొమ్ములే. వీటి భద్రత అత్యవసరం.

# బంగారం ధరలు 'నిర్దిష్ట పరిమితులు' దాటలేదు

**ప్రభుత్వం మానటరింగ్ చేస్తోంది: నిర్మలా సీతారామన్**

**ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో రూ.590 కోట్ల ఫ్రాడ్**

**బ్యాంకింగ్ వ్యవస్థకు ఎలాంటి ముప్పులేదన్న ఆర్‌బీఐ గవర్నర్**



పెరుగుతున్న బంగారం ధరలను ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం అన్నారు. సాధారణంగా పండుగల సమయంలో బంగారం ధరల్లో పెరుగుదల కనిపిస్తుందని, అయితే ప్రస్తుతం పసిడి ధరలు నిర్దిష్ట పరిమితులు దాటలేదని ఆమె పేర్కొన్నారు. బడ్జెట్ ప్రసంగం తర్వాత సంప్రదాయం ప్రకారం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఆ సమావేశం తరువాత ఆమె మీడియా సమావేశం ఈ కీలక వ్యాఖ్యలు చేశారు."భారతదేశంలోని కుటుంబాలకు బంగారం ఎప్పుడూ పెట్టుబడే. అందుకే పండుగల సీజన్‌లో సాధారణంగా ధరల్లో పెరుగుదల కనిపిస్తుంది. మేము దీనిని గమనిస్తున్నాం. అయితే ప్రస్తుతానికి పసిడి ధరలు ఒక నిర్దిష్ట పరిమితిని పెరిగినట్లు కనిపించడం లేదు."

**వ్యవస్థాగత లోపం లేదు**

ఐడీబీఐ బ్యాంక్ గురించి మాట్లాడుతూ, అందులో ఎలాంటి వ్యవస్థాగత లోపం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. విధానపరమైన నిర్ణయం ప్రకారం, ఇండివిడ్యువల్ కంపెనీలపై వ్యాఖ్యలు చేయదన్నారు. ఆర్‌బీఐ వద్ద తగినంత ద్రవ్య లభ్యత (లిక్విడిటీ) ఉందని ఆమె వివరించారు. "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద తగినన్ని నిధులు ఉన్నాయి. ఐదేళ్ల వరకు రుణాలు (క్రెడిట్) పొందే అవకాశం ఉంది. దేశ అవసరాలకు అవసరమైనవన్నీ చేస్తాం" అని ఆమె అన్నారు.


**అమెరికా సుంకాల ప్రభావం**

భారత ఆర్థిక వ్యవస్థపై అమెరికా సుంకాల ప్రభావంపై గురించి ఇప్పుడే వ్యాఖ్యానించలేము. వాణిజ్య మంత్రిత్వశాఖ పరిస్థితులను క్షుణ్ణంగా సమీక్షిస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇక బంగారం, వెండి దిగుమతులు ప్రస్తుతం ఆందోళనకరమైన స్థాయిలో లేవని, ఆర్‌బీఐ దీనిని పర్యవేక్షిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు భారీ స్థాయిలో బంగారాన్ని సేకరిస్తుండడం వల్లనే పసిడి ధరలు పెరుగుతున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. బ్యాంకులు తమ ప్రధాన వ్యాపారంపై దృష్టి పెట్టాలని సూచించారు. భారత వృద్ధిలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అందుకు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని, కార్పొరేట్, బడా వ్యాపారవేత్తలను కోరారు.ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో జరిగిన రూ.590 కోట్ల మోసానికి సంబంధించిన పరిణామాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిశితంగా గమనిస్తోందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. అయితే ఇందులో ఎలాంటి వ్యవస్థాగత లోపం లేదని ఆయన సోమవారం తేల్చిచెప్పారు.' చండీగఢ్‌లోని ఓ ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ శాఖకు చెందిన ఉద్యోగులు, ఇతరులు రూ.590 కోట్ల మోసానికి పాల్పడ్డారు. హరియాణా రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన కొన్ని నిర్దిష్ట ఖాతాల్లోని డబ్బును వాళ్లు దారి మళ్లించారు' అని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఆదివారం వెల్లడించింది. అయితే ఈ ఫ్రాడ్ ప్రభావం చండీగఢ్ బ్రాంచ్‌లోని ఇతర కస్టమర్లపై ఏమాత్రం ఉండదని బ్యాంక్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ఆర్‌బీఐ గవర్నర్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.ఇక బంగారం ధరలు పెరిగినప్పటికీ, బంగారం దిగుమతుల విలువ పెరగలేదని ఆర్‌బీఐ గవర్నర్ పేర్కొన్నారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో ఏకీభవిస్తూ, మన ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక అవసరాలకు అనుగుణంగా నిధులు అందించడానికి తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఇక స్థూల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు గురించి మాట్లాడుతూ , "ప్రస్తుతం మన వద్ద ఎఫ్‌డీఐలు చాలా బలంగా ఉన్నాయి. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది మంచి వృద్ధి రేటు కనిపిస్తోంది. మా వద్ద సరిపడా నిల్వలు ఉన్నాయి" అని సంజయ్ మల్హోత్రా చెప్పారు.

# భారత్ - ఒమన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

**భారత్- ఒమన్ ప్రతినిధులు సంతకాలు**

**మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం**



గల్ఫ్ దేశాలతో తన ఆర్థిక బంధాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా భారత్ వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో భారత్ - ఒమన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను పెంపొందించే లక్ష్యంతో భారత్, ఒమన్ ప్రతినిధులు గురువారం మస్కట్?లో ప్రధాని మోదీ సమక్షంలో ఈ డీల్?పై సంతకాలు చేశారు. ఇరుదేశాల మధ్య ఆర్థిక సంబంధాలు స్థిరంగా విస్తరిస్తున్న తరుణంలో ఈ ఒప్పందం జరిగింది.భారత్, ఒమన్ మధ్య 2024 ఆర్థిక సంవత్సరంలో ద్వైపాక్షిక వాణిజ్యం 8.947 బిలియన్ డాలర్లుగా ఉండగా, 2025 ఆర్థిక సంవత్సరంలో ఇది 10.613 బిలియన్ డాలర్లకు పెరిగింది. అదే సమయంలో ఒమన్ లో 6,000 కంటే ఎక్కువ భారత్-ఒమన్ సంయుక్త సంస్థలు పనిచేస్తుండటంతో పెట్టుబడి సంబంధాలు కూడా బలంగా ఉన్నాయి. ప్రస్తుతం 80 శాతానికి పైగా భారతీయ వస్తువులు సగటున 5 శాతం సుంకంతో ఒమన్ కు ఎగుమతి అవుతున్నాయి. అయితే కొన్ని రకాల మాంసాలు, మద్యం, పొగాకు వంటి ఎంపిక చేసిన ఉత్పత్తులపై సుంకాలు సున్నా నుంచి 100 శాతం వరకు ఉన్నాయి.ఈ ఒప్పందాన్ని ద్వైపాక్షిక సంబంధాలలో ఒక మైలురాయిగా భారత్ అభివర్ణించింది. "రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, వ్యవసాయం, సాంకేతికత, అభివృద్ధి చెందుతున్న రంగాలు, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాలతో సహా అనేక విస్తృత అంశాలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఒమన్ సుల్తాన్ తారిక్ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. వారు ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై కూడా చర్చించారు" అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' ప్రదానం చేశారు. ఇది ఆ దేశ రెండో అత్యున్నత పురస్కారం. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కృషి చేసినందుకు 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారంలో మోదీని ఒమన్ ప్రభుత్వం సత్కరించింది. భారత్, ఒమన్ మధ్య కుదిరిన సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సీఈపీఏ) ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త విశ్వాసం, దిశ, శక్తిని ఇస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ డీల్ రెండు దేశాల ఉమ్మడి భవిష్యత్తుకు బ్లూప్రింట్ లాంటిదన్నారు. ఈ ఒప్పందం భారత్- ఒమన్?ల వాణిజ్యాన్ని పెంచుతుందని అభిప్రాయపడ్డారు. పెట్టుబడులకు కొత్త విశ్వాసాన్ని ఇస్తుందని, ప్రతి రంగంలో అవకాశాలకు ద్వారాలు తెరుస్తుందన్నారు. ఈ మేరకు ఇండియా-ఒమన్ వ్యాపార సదస్సులో మోదీ వ్యాఖ్యానించారు."ఈ డీల్ యావత్ ప్రపంచానికి ప్రయోజనకరం. ఒమన్ కు మరింత ప్రయోజనకరం. ఎందుకంటే భారత్, ఒమన్ మంచి మిత్రదేశాలు. ఇరుదేశాల ప్రజలు ఒకరికొకరు బాగా తెలుసు. రెండు దేశాల వ్యాపార సంబంధాలపై తరతరాలుగా నమ్మకం ఉంది. మేము ఒకరి మార్కెట్ లను ఒకరం బాగా అర్థం చేసుకున్నాం. వాణిజ్య, పెట్టుబడి సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి శిఖరాగ్ర సమావేశం నుంచి వచ్చిన ఊపును ఉపయోగించుకోవాలని రెండు దేశాల వ్యాపారస్తులను సూచిస్తున్నాను. ఈరోజు శిఖరాగ్ర సమావేశం భారత్-ఒమన్ భాగస్వామ్యానికి కొత్త దిశను, కొత్త వేగాన్ని ఇస్తుంది. శతాబ్దాల సుసంపన్న చరిత్ర కలిగిన భారత్-ఒమన్ వాణిజ్య వారసత్వానికి వారసులు. నాగరికత ప్రారంభం నుంచి ఇరుదేశాల పూర్వీకులు ఒకరితో ఒకరు సముద్ర వాణిజ్యం చేస్తున్నారు" అని మోదీ వ్యాఖ్యానించారు.ప్రధాని మోదీ ఇథియోపియా పర్యటనను ముగించుకొని బుధవారం ఒమన్?కు వెళ్లారు. అక్కడ ఒమన్ ఉప ప్రధాని (రక్షణ వ్యవహారాలు) సయ్యిబ్ షిహాబ్ బిన్ తారిక్ అల్ సయిద్ తో భేటీ అయ్యారు. పలు ద్వైపాక్షిక, ప్రాంతీయ అంశాలపై చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య ఉన్న మైత్రీ బంధాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా సమాలోచనలు చేశారు. ఈ క్రమంలో మోదీ సమక్షంలో భారత్- ఒమన్ మధ్య స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందం కుదిరింది. భారత్-ఒమన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్ల అవుతుండటాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఓ ఎగ్జిబిషన్‌ను మోదీ వీక్షించారు. ప్రధాని హోదాలో మోదీ ఒమన్ లో పర్యటించడం ఇది రెండోసారి.


# ధర ఎక్కువైనా.. 24 గంటల్లో కొనేశారు!



బ్రిటిష్ లగ్జరీ కార్ల బ్రాండ్ నుంచి బీఎండబ్ల్యు ఏజీ కింద భారతదేశంలో లాంచ్ అయిన.. లేటెస్ట్ కారు 'మినీ కూపర్ కన్వర్టిబుల్' వినియోగదారుల నుంచి అద్భుతమైన స్పందనను పొందింది. డిసెంబర్ 12న ఇండియన్ మార్కెట్లో ప్రారంభమైన ఈ మోడల్ మొదటి బ్యాచ్ బుకింగ్స్ 24 గంటల్లో పూర్తయ్యాయి.మినీ కూపర్ కన్వర్టిబుల్ ప్రారంభ ధర రూ. 58.50 లక్షలు (ఎక్స్ షోరూమ్). దీనికి సంస్థ మన దేశానికి సీబీయూ మార్గం ద్వారా దిగుమతి చేసుకుంటుంది. ఈ కారణంగానే దీని ధర కొంత ఎక్కువగా ఉంటుంది.మినీ కూపర్ కన్వర్టిబుల్ ధర సాధారణ కార్ల కంటే కొంత ఎక్కువే అయినప్పటికీ .. కొనుగోలుదారులు మాత్రం వెనక్కి తగ్గకుండా బుక్ చేసుకున్నారు. తరువాత బ్యాచ్ బుకింగ్స్ వచ్చే ఏడాది ప్రారంభంలో ప్రారంభం కానున్నాయి. ప్రీమియం ఫీచర్స్ పొందిన ఈ కారు నాలుగు వేర్వేరు రంగులలో లభిస్తుంది. కొత్త మినీ కూపర్ కన్వర్టిబుల్ సిగ్నేచర్ మినీ సిల్హౌట్ పొందుతుంది. దీని ముందు భాగంలో రౌండ్ ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్స్, కొత్త రేడియేటర్ గ్రిల్ లేఅవుట్ చూడవచ్చు. ఇది 18-అంగుళాల ఏరోడైనమిక్ డ్యూయల్-టోన్ అల్లాయ్ వీల్స్‌పై నడుస్తుంది. వెనుక భాగంలో, ఇది ఫ్లష్ సర్ఫేస్ స్టైలింగ్‌లో పూర్తయిన ఎల్ఈడీ టెయిల్‌లైట్స్ కనిపిస్తాయి.

# జనరేటివ్ ఏఐ కంటే స్పష్టమైన ఫలితాలిచ్చే దిశగా..

**ఏఐ వ్యూహాన్ని మార్చుకుంటున్న సేల్స్ ఫోర్స్**




ప్రపంచంలోనే అతిపెద్ద ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ సంస్థల్లో ఒకటైన సేల్స్ ఫోర్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విషయంలో తన దూకుడును తగ్గించుకుంటోంది. గత ఏడాది కాలంగా లార్జ్ ల్యాంగ్వేజీ మోడల్స్ పనితీరుపై నమ్మకం సడలడమే ఇందుకు ప్రధాన కారణం. జనరేటివ్ ఏఐ కంటే మరింత స్పష్టమైన ఫలితాలనిచ్చే నిర్ణయాత్మక ఆటోమేషన్ వైపు కంపెనీ మొగ్గు చూపుతోంది.**నమ్మకం కోల్పోతున్న ఎగ్జిక్యూటివ్‌లు**'ఒక సంవత్సరం క్రితం ఎల్ఎల్ఎంల గురించి మాకున్న నమ్మకం ఇప్పుడు లేదు' అని సేల్స్ ఫోర్స్ ప్రొడక్ట్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంజ్న పరులేకర్ అంగీకరించారు. ఏఐ నమూనాల్లో ఉండే రాండమ్‌నెస్(యాదృచ్ఛికం) వల్ల వ్యాపార పనుల్లో తప్పులు దొర్లే ప్రమాదం ఉందని, అందుకే తమ కొత్త ఉత్పత్తి అయిన ఏజెంట్ ఫోర్స్‌లో మరింత నియంత్రిత ఆటోమేషన్‌ను ప్రవేశపెడుతున్నామని ఆమె వెల్లడించారు.**సాంకేతిక వైఫల్యాలే కారణమా?**ఏజెంట్ ఫోర్స్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మురళీధర్ కృష్ణప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మోడల్స్‌కు ఎనిమిది కంటే ఎక్కువ సూచనలు ఇచ్చినప్పుడు అవి గందరగోళానికి గురవుతున్నాయి. ముఖ్యంగా..ఎక్కువ సూచనలు ఉంటే ఎల్ఎల్ఎంలు కీలకమైన ఆదేశాలను వదిలివేస్తున్నాయి.వినియోగదారులు అసంబద్ధమైన ప్రశ్నలు అడిగినప్పుడు ఏఐ తన అసలు లక్ష్యాన్ని మర్చిపోయి పక్కదారి పడుతోంది.25 లక్షల కస్టమర్లు ఉన్న వివింట్ వంటి కంపెనీలు కస్టమర్ సర్వేలను పంపడంలో ఏఐ విఫలమైందని గుర్తించాయి. దీన్ని సరిదిద్దడానికి ఇప్పుడు మళ్లీ పాత పద్ధతిలో 'ట్రిగ్గర్లను' ఏర్పాటు చేయాల్సి వస్తోంది.**డేటా ఫౌండేషన్లపై దృష్టి**ఏఐ ద్వారా వేల కోట్లు ఆర్జించవచ్చని భావించిన సేల్స్‌ఫోర్స్ సీఈఓ మార్క్ బెనియోఫ్ ఇప్పుడు డేటా ఫౌండేషన్లపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నారు. సరైన డేటా లేకుండా ఏఐ ఇష్టారీతిన ప్రవర్తిస్తుందని చెప్పారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. ఏఐ ఏజెంట్ల విస్తరణ కారణంగా కంపెనీ తన సహాయక సిబ్బందిని 9,000 నుంచి 5,000కి తగ్గించిందని వెల్లడించారు

# బంగారం, వెండి ధరలు.. మళ్లీ కొత్త మార్క్‌లు



దేశంలో బంగారం, వెండి ధరలు వరుస పెరుగుదలతో కొనుగోలుదారులకు షాకులిస్తున్నాయి. పసిడి ధరలు (ɿశీఝఎ +శీశ్రీస =ఛ్‌వ) ఐదో రోజు కొత్త మార్క్‌లను తాకాయి. అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌లో మార్పులు వస్తున్నాయి. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇక వెండి ధరలు కూడా మళ్లీ భారీగా పెరిగాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో ఈరోజు బంగారం, వెండి ధరలు (ɿశీఝఎ గాఅశ్రీజవతీ =ఛ్‌వ) ఎలా ఉన్నాయో కింద తెలుసుకుందాం.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక



## హనుమంతుడి జన్మస్థలంలో గ్రాండ్‌గా మొదలైన 'జై హనుమాన్'
## రిషబ్ శెట్టితో భారీ సీక్వెల్!



విజయనగర సామ్రాజ్య పుణ్యక్షేత్రం, హనుమంతుడి జన్మస్థలంగా భావించే హంపిలోని అంజనాద్రి బెట్ట సాక్షిగా 'జై హనుమాన్' చిత్రానికి ఆదివారం అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఈ భారీ సీక్వెల్‌ను మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఈ వేడుకలో చిత్ర బృందంతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. గత ఏడాది కాలంగా రణవీర్ సింగ్ ప్రాజెక్ట్ వంటి ఇతర పరిణామాల వల్ల ఈ సినిమా ఆలస్యమైనప్పటికీ, నేటి పూజా కార్యక్రమాలతో పనులు అధికారికంగా ఊపందుకున్నాయి. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్రలో 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి నటిస్తుండగా, రానా దగ్గుబాటి ఒక కీలక పాత్రలో మెరవనున్నారు. మొదటి భాగం హీరో తేజ సజ్జా కూడా ఈ సినిమాలో భాగం కావడం విశేషం. పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ 2026 మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో ప్రారంభం కానుంది. మొదటి భాగం కంటే విజువల్స్ పరంగా అద్భుతంగా ఉండేలా 'అంజనాద్రి 2.0' పేరుతో సరికొత్త ప్రపంచాన్ని దర్శకుడు ప్రశాంత్ వర్మ సిద్ధం చేస్తున్నారు. భక్తి, యాక్షన్ కలగలిపి ఈ చిత్రాన్ని అద్భుత దృశ్యకావ్యంగా మలిచేందుకు చిత్ర యూనిట్ సన్నద్ధమవుతోంది.



## ఈ అవార్డ్ వారికే అంకితమిస్తున్నా: అల్లు అర్జున్

పుష్ప-2 మూవీకి ఉత్తమ నటుడిగా ఫిల్మ్ ఫేర్ అవార్డ్ రావడంపై ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్పందించారు. ఇంత అద్భుతమైన గౌరవం ఇచ్చినందుకు ఫిల్మ్‌ఫేర్‌కు ధన్యవాదాలు తెలిపారు. నన్ను ఇంతలా ప్రేమించే దేశంలో అవార్డ్ స్వీకరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. మీ అందరి ప్రేమ, ఆశీర్వాదాలకు తానెప్పుడు విధేయుడినని ట్వీట్ చేశారు. ఈ అవార్డ్‌ను హద్దుల్లేని నా అభిమానుల ప్రేమకు అంకితం చేస్తున్నట్లు బన్నీ ప్రకటించారు. కాగా..కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన 70వ ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్‌లో ఐకాన్‌స్టార్ ఉత్తమ నటుడిగా అవార్డ్ అందుకున్నారు. 2024లో విడుదలైన పుష్ప-2 చిత్రానికి ఈ ఘనత సొంతం చేసుకున్నారు. ఈ చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా సుకుమార్, బెస్ట్ మ్యూజిల్ ఆల్బమ్‌కు దేవీశ్రీ ప్రసాద్, ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ విభాగంలో రామకృష్ణ అండ్ మోనిక అవార్డులు అందుకున్నారు. అంతేకాకుండా 2024లో ఉత్తమ చిత్రంగా పుష్ప-2 నిలిచింది. ఈ చిత్రం తెలుగు ఇండస్ట్రీలో అత్యధికంగా ఐదు విభాగాల్లో ఫిల్మ్ ఫేర్ అవార్డులు కొల్లగొట్టింది.



## సోషల్ మీడియా ట్రోలింగ్.. సామ్ రియాక్షన్ ఇదే!

దర్శకుడు రాజ్ నిడిమోరును పెళ్లి చేసుకున్నాక సమంత ముఖం వెలిగిపోతోంది. ఒకప్పుడు విచారంగా కనిపించే తన ముఖం ఇప్పుడు వెయ్యి ఓల్ట్ల బల్బులా ప్రకాశిస్తోంది. ప్రస్తుతం సంతోషకర జీవితం గడుపుతున్న సామ్ మా ఇంటి బంగారం అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. పెళ్లి తర్వాత ఆమె నుంచి వస్తున్న మొదటి సినిమా ఇదే కావడం విశేషం! ఈ చిత్రం మే 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

**ఏదీ నన్ను కదిలించలేదు**

ఇదిలా ఉంటే తాజాగా తను సోషల్ మీడియాలో అభిమానులతో చిట్‌చాట్ చేసింది. ఫ్యాన్స్ అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా సమాధానాలిచ్చింది. సోషల్ మీడియాలో వచ్చే ప్రశంసలు, విమర్శలపై మీరు ఎలా స్పందిస్తారు? అని ఓ వ్యక్తి అడిగారు. అందుకు సమంత స్పందిస్తూ.. ప్రశంసలు నన్ను కదిలించలేవు. అలాగే విమర్శలు కూడా నన్ను ఎఫెక్ట్ చేయవు. కానీ, నెగెటివిటీని నా ఇంటివరకు తీసుకొస్తే మాత్రం మిమ్మల్ని బ్లాక్ చేస్తాను.

**దానర్థం అదే..**

అలా నా స్పేస్‌ను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకుంటాను. మిమ్మల్ని బ్లాక్ చేశానంటే నేను బాధపడ్డానని కాదు. మీలాంటివారికి నాదగ్గర చోటు లేదని అర్థం అని రిప్లై ఇచ్చింది. మీలోని ఓ ఫన్నీ థింగ్ ఏంటని అడగ్గా.. కిందపడి మరీ నవ్వుతానంది. ఎక్కువ బాధ లేదా ఒత్తిడికి గురైనప్పుడు ఏం చేస్తారని అడగ్గా.. ధ్యానం చేస్తానని బదులిచ్చింది.

**సినిమా**

మా ఇంటి బంగారం సినిమా విషయానికి వస్తే.. ఇందులో సమంత పెళ్లయిన అమ్మాయిగా కనిపించనుంది. అలాగే ఆపద వచ్చినప్పుడు కత్తి పట్టేందుకు కూడా వెనుకాడని శివంగిగానూ అలరించనుంది. గుల్షన్ దేవయ్య కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహించింది.



## నిరాశపర్చిన రాజాసాబ్.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి ప్రభాస్ మరో ఛాన్స్.. !

గ్లోబర్ స్టార్ యాక్టర్ ప్రభాస్ రీసెంట్‌గా రాజాసాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. టాలీవుడ్ టాప్ లీడింగ్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. ఇదిలా ఉంటే ప్రభాస్ మరోసారి ఇదే బ్యానర్‌లో సినిమా చేసేందుకు రెడీ అవుతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఫెయిల్యూర్ తర్వాత ప్రభాస్ నిర్మాత టీజీ విశ్వప్రసాద్‌ను కలిసి మరో సినిమా చేస్తానని హామీనిచ్చాడట. బాక్సాఫీస్ ఫలితాలతో సంబంధం లేకుండా ప్రభాస్ తీసుకున్న ఈ నిర్ణయం మరోసారి తన గొప్ప మనసును చాటుతోంది. ప్రభాస్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రీయూనియన్ ప్రాజెక్టుకు సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుందట. మరి ఈ సినిమాను డైరెక్ట్ చేయబోయేది ఎవరో..? ప్రభాస్ స్టార్‌డమ్‌కు తగ్గకుండా ఎలివేట్ చేసేలా ఈ కొత్త ప్రాజెక్టు ఉండాలని ఆశిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎప్పుడెప్పుడు అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఉంటుందా..? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. ప్రభాస్ ఖాతాలో ప్రస్తుతం సలార్ 2తోపాటు ఫౌజీ, స్పిరిట్ సినిమాలున్నాయి.



The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.in epaper.vaarthasandhya.in. Cell : 73961 22101 , 99517 51662.